RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 23 డిసెంబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:171



"గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధుల కరదీపిక" ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శీహరి, అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులుపంచాయతీరాజ్ చట్టం-2018, గ్రామపంచాయతీల విధులు, బాధ్యతలకు సంబంధించి సమగ్ర సమాచారంతో 292 పేజీల పుస్తకాన్ని రూపొందించిన తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులకు ఈ కరదీపికను అందించనున్న ప్రభుత్వం.

## అటవీ భూముల ఆక్రమణ.. సుమోటో కేసుగా స్వీకరించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ డిసెంబర్ 22 ;': ఉత్తరాఖండ్ లో భారీ స్థాయిలో అటవీ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఆ అంశంపై దాఖలైన పిటీషన్‌ను ఇవాళ సుప్రీంకోర్టు స్వీకరించింది. అటవీ భూముల్ని ఆక్రమిస్తుంటే, స్థానిక రాష్ట్ర ప్రభుత్వం మూగ ప్రేక్షకుడిలా కూర్చున్నదని సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. అటవీ భూముల ఆక్రమణ కేసును సుమోటోగా స్వీకరిస్తున్నట్లు కోర్టు చెప్పింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌ను విచారించింది. ఎంక్వైరీ కమిటీ వేసి, ఆ రిపోర్టును సమర్పించాలని ఉత్తరాఖండ్ చీఫ్ సెక్రటరీని ధర్మాసనం ఆదేశించింది.కండ్ల ముందే అటవీ భూమిని లాగేసుకుంటుంటే, ఉత్తరాఖండ్ అధికారులు మూగ ప్రేక్షకుల్లా ఉండడం షాక్‌కు గురి చేస్తున్నదని, అందుకే దీన్ని సుమోటో కేసుగా స్వీకరిస్తున్నట్లు కోర్టు చెప్పింది. చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ కన్జర్వేషన్ సెక్రటరీ నివేదిక ఇచ్చే వరకు థార్డ్ పార్టీ ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దు అని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. నివాసిత ఇండ్ల మినహా ఖాళీ భూములను అటవీశాఖ తమ ఆధీనంలోకి తీసుకోవాలని కోర్టు తన ఆదేశాల్లో వెల్లడించింది. అనితా ఖండ్వాల్ దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు వాదనలు చేపట్టింది.

# ఒకే గొడుగు కిందకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలు

### భూభారతి పోర్టల్ తో అనుసంధానం ,ఒక్క క్లిక్‌తో రైతులకు పూర్తి భూసమాచారం ,ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ రూపకల్ప

### సి.సి.ఎల్. కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- భూ పరిపాలన వ్యవస్థను అందించడానికి రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్, మరింత పారదర్శకంగా వేగవంతంగా సర్వే విభాగాలను ఒకే ప్లాట్ ఫామ్ మీదకు తీసుకువచ్చి భూభారతి పోర్టల్ తో అనుసంధానం చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వచ్చే జనవరి నెలలో ఆధునీకరించిన ఈ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. సోమవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాంపల్లిలోని సి.సి.ఎల్.ఎ. కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వివిధ విభాగాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ భూ పరిపాలనకు కేంద్రమైన సిసిఎల్ ఎ కార్యాలయం నిర్వహణ సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్‌కు ధీటుగా ఆఫీసును ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే నెలలో మరోసారి కార్యాలయాన్ని తనిఖీ చేస్తానని, అప్పటివరకు కొంతమార్పు కనిపించాలని అన్నారు. వరుసగా విభాగాల వారీగా సమీక్షించడం కూడా జరుగుతుందని ఇందుకు సంబంధించి అధికారుల పూర్తి సమాచారంతో సిద్దంగా ఉండాలన్నారు. దశాబ్దాల క్రితం ప్రభుత్వం వివిధ అవసరాల కోసం ప్రైవేటు వ్యక్తుల నుంచి భూ సేకరణ జరిపిందని, ఇప్పటికీ కొన్ని భూములు ప్రైవేటు వ్యక్తుల పేరు మీదే ఉన్నాయని ఇవన్నీ కూడా రికార్డులలో మార్చాలని, అలాగే అసైన్డ్ , భూధాన్ భూములపై సమీక్షతో పాటు కొన్ని సంవత్సరాల నుంచి ఉద్యోగులపై విజిలెన్స్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఏ విభాగంలో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి, కోర్టు కేసులన్నింటిపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగానిర్మించబోయే తహశీల్దార్ కార్యాలయాలు ఒకే మోడల్‌గా ఉండాలని ఇందుకు సంబంధించిన డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఒక్క క్లిక్‌తో రైతుకు సంబంధించిన భూముల



పూర్తి సమాచారం లభించేలా అదేవిధంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్, నాలా ఆర్డర్లు, ఆర్వోఆర్ , గ్రామాల న, ఫీడ్ బ్యాక్ వంటి పూర్తి సమాచారం లభించేలా సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలతో అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్‌ను పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ చేయబోన్నామని తెలిపారు. ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయిన వెంటనే కావాల్సిన సమాచారం లభిస్తుందన్నారు. క్రయ విక్రయదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి సర్వే నెంబర్‌కు మ్యాప్ ను రూపొందించే ప్రక్రియను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. రెవెన్యూ వ్యవస్థ ఆధునీకరణ చేసే ప్రతిపనిలో సామాన్యుని కోణం ఉండాలని ఎలాంటి లోపాలకు, తారుమారుకు ఆస్కారం లేకుండా సాఫ్ట్ వేర్‌ను అభివృద్ధి పరచాలని సూచించారు ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు, సిసిఎల్ఎ ఇన్‌ఛార్జి కార్యదర్శి మంధా మకరంద్. ఎన్.ఐ.సి. ఎస్.ఐ.ఓ ప్రసాద్, విజయ్‌మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ.. సుక్మా జిల్లాలో ఆయుధ కర్మాగారం ధ్వంసం



ఛత్తీస్‌గఢ్ డిసెంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఇప్పటికే ఆపరేషన్ కగార్ తో కకావికలమైన మావోయిస్టుల కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా లోని మావోయిస్టుల ఆయుధ కర్మాగారాన్ని భద్రతాబలగాలు, పోలీసులు సంయుక్తంగా ధ్వంసం చేశారు. దాంతో అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కుట్రను భగ్నంచేశారు. సుక్మా జిల్లా మీనాగట్టా అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలతోపాటు పోలీసులు కూంబింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మావోయిస్టులు నిర్వహిస్తున్న ఆయుధ తయారీ కేంద్రాన్ని భద్రతాబలగాలు గుర్తించాయి. అందులో భారీ ఎత్తున ఉన్న ఆయుధాలను, సింగిల్ షాట్ రైఫిల్స్‌ను, డిటోనేటర్లను, భారీ పేలుడు పదార్థాలను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. అలాగే భద్రతాదళాలే లక్ష్యంగా బాంబుల తయారీకి సంబంధించిన మెటీరియల్‌ను సైతం వారు పేల్చేశారు. 2026 మార్చి నెల ఆఖరులోపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.అందుకోసం మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో కేంద్ర భద్రతా బలగాలతోపాటు ఆ రాష్ట్ర పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న వరుస ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వందల సంఖ్యలో మావోయిస్టులను భద్రతా బలగాలు అరెస్ట్ చేశాయి. ఇక జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రభుత్వాల ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు.

## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షల కోట్లు అప్పులు చేశారు

## బిఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేలకోట్లు చెల్లిస్తున్నాం

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



హైదరాబాద్ డిసెంబర్ 22 పాలమూరు-ఎస్ఎల్‌బిసిని బిఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా..? అని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రశ్నించారు. కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్షల కోట్లు అప్పులు చేశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16 వేల కోట్లు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డికి సంబంధించి తాను రాసిన లేఖలో 90 టిఎంసిలు అని స్పష్టంగా ఉందని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డికి పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదని అన్నారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండా పాలమూరు ప్రజలకు బిఆర్ఎస్ అన్యాయం చేసిందని.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.5 వేల కోట్ల పెండింగ్ బిల్లులు పెట్టారని తెలిపారు. కెసిఆర్ డిజైన్ చేసి, నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. మేడిగడ్డ గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని విమర్శించారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులతోనే రాష్ట్రంలో సాగునీరు అందుతోందని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టిఎంసిలు మాత్రమే అని.. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బిఆర్ఎస్ ఘనత అని అన్నారు. ఎపికి 512, తెలంగాణకు 299 టిఎంసిలు అనేది పదేళ్లకు అంగీకరించారని ఆరోపించారు.

ప్రజాబలం

23 డిసెంబర్ 2025 మంగళవారం

# రాష్ట్రాలపై ఉపాధి భారం

జి రామ్ జి బిల్లును గురువారం లోక్‌సభ ఆమోదించింది. ఇది చట్టం కాబోతున్నది. అయితే సరికొత్త చట్టం కాదు. ఇప్పటికే ఇది అమలులో ఉన్నది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 గా నిన్నటి వరకు అమలులో ఉన్నది. రాష్ట్రపతి ఆమోదంతో కొత్త పేరు అమలులోకి వస్తుంది. అందులో ఏ అంశాలున్నాయనే విషయం పెద్దగా చర్చించాల్సిన అవసరం లేదు. గ్రామాలలో ఉన్న పేదలకు ప్రత్యేకించి వ్యవసాయ కూలీలకు ఈ చట్టం ఉపాధిని కల్పిస్తున్నది. దాని మీద చర్చలు ఎన్నో జరిగాయి. విమర్శలు, ప్రతి విమర్శలు మరెన్నో వచ్చాయి. అయితే నిరుపేదలకు ఈ చట్టం ఎంతో మేలు చేస్తుందనే విషయంలో ఎటువంటి సందేహం లేదు. అయితే ఈ చట్టంలో గతంలో ఉన్న ముఖ్యమైన అంశం మారిపోతున్నది. అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా విషయం. గతంలో ఈ పథకం బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే. కానీ కొత్త చట్టం ద్వారా ఖర్చులో రాష్ట్రాలపై భారం మోపనున్నది. బడ్జెట్‌లో 60 శాతం కేంద్రం నుంచి, 40 శాతం రాష్ట్రాలు భరించాల్సి ఉంది. ఇంకా కూలీల శ్రమ యంత్రాల వాడకం పైన కూడా కొన్ని నిర్ణయాలు చేశారు. అంతేకాకుండా అత్యంత ముఖ్యమైనది, కూలీల డిమాండ్‌ను బట్టి కాక, ప్రభుత్వాల నిర్ణయాలను బట్టి పనులను కల్పిస్తారు. గతంలో కనీసం వంద రోజుల పని దినాలను కల్పించాల్సి ఉంది. కాని దానిని 125 రోజులకు పెంచారు. ఇది కేవలం కంటితుడుపు మాత్రమే. కానీ ఈ రోజు రాష్ట్రాలు ఇందులో ఆర్థికంగా తమ బడ్జెట్‌లను వెచ్చించాలి. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వాలు ఆ వాటాను కల్పించకపోతే, ఆ పథకం అమలు సాధ్యం కాదు. ఇప్పటికే చాలా పథకాల్లో ఇటువంటి షరతులు విధించి, పథకాలనే నిలిపివేసిన ఘటనలున్నాయి. ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం అందులో భాగమే. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటాలను వెచ్చించకపోవడం వల్ల కేంద్రం నిధులను విడుదల చేయడం ఆపేసింది. పంజాబ్ రాష్ట్రంలో ఈ స్కాలర్ షిప్స్ సమస్య ప్రభుత్వాన్నే మార్చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలను రేపు కూలీల ముందు దోషులుగా నిలబడే పరిస్థితి రాబోతున్నది. అంటే జి రామ్ జి పథకం రేపు రాష్ట్ర ప్రభుత్వాల నిస్సహాయతను బజారులో నిలబట్టే పరిస్థితి రాబోతున్నది. దానితో పథకమే ప్రశ్నార్థకం కాబోతున్నది. కేంద్ర ప్రభుత్వం ఆశిస్తున్నది కూడా అదే. క్రమంగా ఈ పథకాన్ని ఆచరణలో రద్దు చేయాలన్నదే ఉద్దేశం. ఇప్పటికే దేశంలోని చాలా రాష్ట్రాలు తమ బడ్జెట్‌ల ద్వారా అమలులో ఉన్న పథకాలనే కొనసాగించలేని పరిస్థితిలో ఉన్నాయి. ఉద్యోగుల జీతాలు, పెన్షన్‌లను సరైన సమయంలో చెల్లించలేని దీనస్థితిలో ఉన్నాయి. వాటికితోడు ఎన్నికల్లో గెలవడానికి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకోకుండా చేసిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వాలకు గుదిబండలుగా మారిపోయాయి. వీటన్నింటిని నిర్వహించడానికి బ్యాంకులనుంచి అప్పులు తీసుకోవడానికి రిజర్వు బ్యాంకు అనుమతి కోసం విరామం లేకుండా ప్రయత్నిస్తున్నాయి. ఒక్కొక్క రాష్ట్రం తమ అప్పుల పరిమితులను దాటిపోయాయి. దీనితో చాలా రాష్ట్రాలు తమ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవడానికి ప్రభుత్వ భూములను అమ్మకానికి పెడుతున్నాయి. ఇది ఎక్కడి దాకా వెళ్తుందో తెలియదు. సరిగ్గా ఈ పరిస్థితిలో గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తమ బడ్జెట్ నుంచి నిధులను కేటాయించడమంటే అది వాస్తవ విరుద్ధమే అవుతుంది. ఇది మరింత సంక్షోభానికి దారి తీసే అవకాశముంది. అంతిమంగా ఈ పథకమే ఆగిపోయే పరిస్థితులున్నాయి. ఈ పథకాన్ని మొదటి నుంచి బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం వ్యతిరేకత దృష్టితోనే చూస్తున్నది.కానీ, ఖర్చు గానీ ఏనాడు డిమాండ్‌కు తగ్గట్టుగా లేవు. దానికి తోడు కార్డులను తొలగించడం అనేది ఒక నిత్య కార్యక్రమంగా పెట్టుకున్నారు. గత రెండేళ్లలో దాదాపు 50 లక్షల కార్డులను దేశవ్యాప్తంగా తొలగించారు. అంతేకాకుండా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి చేయాల్సినంత ప్రయత్నం చేశారు. ఇప్పుడు ఈ చట్టం అంతిమ సమాధి. దీనికి బిజెపి సామాజిక నేపథ్యమే కారణం. ఈ పథకాన్ని గ్రామాల్లోని ధనిక, మధ్య తరగతి రైతులు వ్యతిరేకిస్తూనే ఉన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోకి వచ్చిన తర్వాత కూలీలలో వేతనం డిమాండ్ పెరిగిందని, తమ పొలాల్లో పని చేయడానికి ముందుకు రావడం లేదని వాళ్లు వాదిస్తున్నారు. అంతేకాకుండా కూలీలలో పెరిగిన ఈ స్వేచ్ఛ గ్రామాల్లో వ్యవసాయ కూలీ పెరుగుదల అనివార్యమైందని, దానితో వ్యవసాయ ఖర్చులు పెరిగాయని రైతులు తమ వ్యతిరేకతను బహిరంగంగానే వ్యక్తంచేస్తున్నారు. గ్రామాల్లో ఈ వర్గమే బలమైనది. ఓట్లు గాని, ఇతర ఏ రాజకీయ ప్రయోజనాలకు గానీ ఈ వర్గమే ఆధారం. ఇది వర్గం, కులాల రీత్యా ఆధిపత్యం కలిగి ఉంది. అందువల్ల ఈ పథకానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టడమంటే ఆధిపత్య కులాలకు, వర్గాలకు అండగా నిలబడడమే. దీని వల్ల బిజెపి ఆధిపత్య కులాల్లో బలాన్ని స్థిరం చేసుకోవడానికి వీలవుతుంది. బెంగాల్‌లో నూటికి 50శాతం మంది ఎస్‌సిలు, ఎస్‌టిలు, ముస్లింలు ఉన్నారు. వీళ్లంతా భూమిలేని నిరుపేదలే. దాని వల్ల ఈ వర్గాలకు వ్యతిరేకింగా మధ్య తరగతి వర్గం కూలీలను సమీకరించే పనిలో పడ్డారు. అందుకే ఈ చట్టం ద్వారా మరో ప్రయోజనం పొందాలని పథకం వేశారు. అదే పేరు మార్పు. అందులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించి, రామ్ పేరును చేర్చడం రెండో ప్రయోజనం. ఎందుకంటే ఇక్కడ పరోక్షంగా ముస్లింల మీద వ్యతిరేకత రెచ్చగొట్టడం. మహాత్మా గాంధీ పేరును తొలగించడం వల్ల జరిగే చర్చలో పరోక్షంగా ముస్లింల విషయాన్ని చేర్చి తమకు అనుకూలంగా దీనిని మలుచుకోవడంలో సఫలీకృతం కావాలని ఆలోచన చేస్తున్నారు. మహాత్మాగాంధీ పైన బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ వర్గాలకు మొదటి నుంచి సదాభిప్రాయం లేదు. అది మహాత్మా గాంధీ హత్యతోనే బయట పడింది. మహాత్మా గాంధీని హత్య చేసిన నాథ్‌రామ్ గాడ్సే హిందూ మహాసభ నాయకుడు. ఆర్‌ఎస్‌ఎస్‌లో కూడా పనిచేశాడని చరిత్రలో ఉన్న విషయం. అదే విధంగా మహాత్మా గాంధీ హత్యానంతరం ఆర్‌ఎస్‌ఎస్ శ్రేణులు మిఠాయిలు పంచుకున్నాయని అప్పటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ గోల్వాల్కర్‌కు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారు. అంతేకాకుండా 2014లో అప్పటి బిజెపి ఎంపి సాక్షి మహారాజ్ నాథ్‌రామ్ గాడ్సే జాతీయ వీరుడు అని ప్రకటించారు. అదే విధంగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన నాయకుడు రాజ్‌భయ్యా నాథ్ గాడ్సేను సమర్థిస్తూ మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. అదే విధంగా నాథ్‌రామ్ గాడ్సేకు ఆశ్రయం ఇచ్చిన వాళ్లలో సావర్కర్ ప్రధానమైన వ్యక్తి. ఆయన అనేక సార్లు గాంధీని విమర్శించిన సందర్భాలు ఉన్నాయి. అయితే గత కొన్ని రోజుల క్రితం ప్రధాని నరేంద్ర మోడీ వీర్ సావర్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, తమ అనుబంధాన్ని చాటుకున్నారు. అయితే బిజెపి మహాత్మా గాంధీని ప్రత్యక్షంగా విమర్శించిన సందర్భాలు తక్కువ. అదే విషయాన్ని గత రెండు రోజుల క్రితం పార్లమెంట్‌లో ఆ పార్టీ ప్రకటించింది. మహాత్మా గాంధీ జయంతిని స్వచ్ఛ అభియాన్‌గా జరుపుకుంటున్న విషయాన్ని కూడా ప్రకటించారు. అది నిజమే. ఇక్కడ గమనించాల్సింది మహాత్మా గాంధీ మీద కోపం ఆయన మీద కాదు. ఆయన ఏ విధానాలను అవలంబించి ముస్లింలను సోదరులుగా చూడాలని ప్రకటించారో ఆ అంశం వాళ్లకు నచ్చదు. ఇప్పుడే ఈ విషయాన్ని లేవనెత్తి, పేరు మార్చడానికి రాబోయే బెంగాల్ ఎన్నికలే కారణం. అక్కడ ముస్లింల మీద వ్యతిరేకతను రెచ్చగొట్టి మిగతా సమాజాన్ని తమ వైపు తిప్పుకోవడానికి ఈ చర్చ వాళ్లకు అవసరం. భారత దేశంలో ముస్లింలు ఉండి హిందూ సమాజాన్ని అవహేళన, దాడులు చేస్తున్నారంటే మహాత్మా గాంధీ విధానాలే కారణమని బిజెపి చెప్పదలచుకున్నది.రాబోయేరోజుల్లో మహాత్మా గాంధీ సెక్యులరిజం, సర్వమత సమానత్వం అనే అంశాలమీద వాళ్లు కాకుండా, వివిధ వ్యక్తులతో మాట్లాడించి, ముస్లిం వ్యతిరేకతను తాము ఓట్లుగా మార్చుకునే ప్రయత్నం చేస్తారు. జి రామ్ జి పేరును బాగా ప్రచారం చేయడం ద్వారా మరో ప్రయోజనాన్ని ఆశిస్తున్నారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడం మీద విమర్శలు రాముని మీదికి మళ్లించి, వీళ్లంతా రాముని వ్యతిరేకులు, హిందూత్వ వ్యతిరేకులు అని చెప్పడం ద్వారా హిందూ భక్తులను కూడా ఇందులో భాగస్వాములను చేసి, దానిని సంఘటితం చేయాలనుకుంటున్నారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా వారి హిందూత్వ ఎజెండా ఉచ్ఛస్థాయికి చేరింది. ఇక వాళ్లు దేనిని సహించే స్థితిలో లేరు. అంతిమంగా హిందూత్వ భావాలను తమ ఎన్నికల ప్రయోజనాలకు వినియోగించుకొని ప్రయోజనం పొందాలని చూస్తున్నారు.

## శీతాకాల విడిది ముగించుకొని ఢిల్లీకి పయనమైన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ







**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 22:** ఈనెల 17న శీతాకాల విడిది కై హైదరాబాద్ వచ్చి వివిధ కార్యక్రమాలలో పాల్గొని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ తిరిగి ఢిల్లీకి బయలుదేరారు. సోమవారము రోజున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పంచాయతీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు×ూూ., మహేష్ భగవత్×ూూ., మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి×ూూ., హకీంపేట ఎయిర్ఫోర్స్ స్టేషన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ కు ఘనంగా వీడ్కోలు తెలిపారు అనంతరం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ఢిల్లీకి బయలుదేరారు.

## రాచకొండ పరిధిలో పెరిగిన ఈ ఏడాది నేరాల సం2య025 క్రైమ్ వార్షిక నివేదికను విడుదల చేసిన సీపీ సుధీర్‌బాబు



జీడిమెట్ల డిసెంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : రాచకొండ పరిధిలో ఈ ఏడాది నేరాల సంఖ్య పెరిగింది. గత ఏడాదితో పోలిస్తే 4,414 కేసులు నమోదయ్యాయని సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం 2025 క్రైమ్ వార్షిక నివేదికను విడుదల చేశారు. గత ఏడాది 28, 626 కేసులు నమోదు కాగా, 2025లో 33,040 కేసులు నమోదు అయ్యాయని వివరించారు.కిడ్నాప్ కేసులు 579 నమోదు కాగా, ఫోక్సో కేసులు 1,224 నమోదయ్యినట్టు తెలిపారు. మర్డర్ ఫర్ గెయిన్ కేసులు 3,దోపిడీ 3, దొంగతనాలు 67, ఇళ్లలో చోరీ 589 , వాహనాల చోరీలు 876 , సాధారణ చోరీలు 1, 161 ,హత్యలు 73 , అత్యాచారాలు 330 , వరకట్నం చావులు 12 ,గృహ హింస 782 కేసులు నమోదైనట్లు చెప్పారు.ఈఏడాది 20 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం స్వాధీనం చేసుకుని 668 మంది నిందితులను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. ఇందులో 256 డ్రగ్స్ కేసులు నమోదు చేశామని, ఇందులో 2,090 కిలోల గంజాయి, 35 కిలోల గంజాయి చాక్లలెట్లు, 34 కేజీల హ్యాశిష్ ఆయిల్ , 216 గ్రాముల ఎండీఎంఏ , 10 కిలోల ఓపీఎం, 242 గ్రాముల హెరాయిన్ , 35 కిలోల గసగసాల సామగ్రి సీజ్ చేసినట్లు వివరించారు.


## ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్‌లను కూల్చివేస్తున్న ఉగ్రవాది రేవంత్‌రెడ్డి మాజీ మంత్రి, హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్ డిసెంబర్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తన రెండేళ్ల పాలనలో చెక్ డ్యామ్‌ల పేల్చివేత, ప్రాజెక్టుల కూల్చివేత తప్ప చేసిందేమీ లేదని మండిపడ్డారు. ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్‌లను కూల్చివేస్తున్న ఉగ్రవాది రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ.. 11 లక్షల 60 వేల 895 ఎకరాలకు నీళ్లిస్తామని అసెంబ్లీ చెప్పారని, కనీసం 11 వేల ఎకరాలకు అయినా నీళ్లు ఇచ్చిండ్రా..? అని ప్రశ్నించారు. తాము 17 లక్షల 24 ఎకరాలకు కొత్త ఆయకట్టు ఇచ్చామని, 31 లక్షల ఎకరాలను స్థిరీకరించామని చెప్పారు. రేవంత్‌రెడ్డి 11 లక్షల ఎకరాలకు నీళ్లు ఎక్కడ ఇచ్చాడో చూపెట్టాలని, లేదంటే ముక్కు నేలకు రాసి తెలంగాణ ప్రజలను క్షమాపణ కోరాలని మండిపడ్డారు.అసెంబ్లీ సాక్షిగా మోసం చేశామని రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సిందిపోయి.. కాంగ్రెస్ నేతలు ఇంక సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. 'నీ ప్రభుత్వం కేసీఆర్ కట్టిన చెక్ డ్యామ్‌లను తూటాలు పెట్టి పేల్చేసింది. వట్టెం పంప్‌హౌస్‌ను ముంచేసింది నీ ప్రభుత్వం. నీ ప్రభుత్వంలో ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు కుప్పకూలింది. శవాలను కూడా బయటికి తీయలేని దద్దమ్మ ప్రభుత్వం రేవంత్‌రెడ్డీ నీది. ఇంకా ఏం మొహం పెట్టుకుని మాట్లాడుతున్నవ్ సిగ్గులేకుండా. ఎస్‌ఎల్‌బీసీ కూలిపోతే శవాలను కూడా బయటికి తీయలేని చేతగాని ప్రభుత్వం నీది' అని హరీశ్‌రావు మండిపడ్డారు.ఎస్‌ఎల్‌బీసీ కూలినా, వట్టెం పంప్‌హౌస్ మునిగినా, చెక్‌డ్యామ్‌లను పేల్చినా ఒక్క ఎఫ్‌ఐఆర్ నమోదు చేయ చేతగాలేదని, ఒక్క చెరువు తవ్విన, ఒక్క ప్రాజెక్టు కట్టిన పాపాన పోలేదని, మీరు నీళ్ల గురించి మాట్లాడుతారా..? అని హరీశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు.



## గాదె ఇన్నయ్య అరెస్టు పిరికి పందుల చర్య సీపీఐ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్





హైదరాబాద్ డిసెంబర్22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); గాదె ఇన్నయ్య అరెస్టు పిరికి పందుల చర్య అనిసీపీఐ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ విమర్శించారు. గాదె ఇన్నయ్య, పేద ప్రజల పన వారి హక్కుల కోసం ప్రజాస్వామిక వ్యవస్థ కొరకు తన గొంతును బలంగా, ముక్యంగా ఆదివాసీల హక్కుల కోసమే ప్రభుత్వని గట్టిగా వినిపిస్తున్నరాన్నేరు. భారత్ బచావో సంస్థతో జాతీయ, సదస్సు లు,సెమినార్ లు, ఆ సంస్త ద్వారా ,ప్రొపెసర్ లు, డాక్టర్లు,న్యాయవాదులు,హక్కుల నేతలు అందరితో భారత్ బచావో సంస్త నడుస్తున్నది ,సంస్త రాజ్య హింస, ప్రభుత్వం ఆదివాసీల పై చేస్తున్న దమన కండ,బూటకపు ఎన్కౌంటర్ ల పై తన గలని,గట్టిగా వినిపిస్తున్న సంస్త నిర్వాహకుడు గాదె ఇన్నయ్య ను బీజేపీ ప్రభుత్వం కక్ష గట్టి ఇన్నయ్య ను అరెస్టు చేయడం అంటే ప్రజాస్వామ్య,పేదల హక్కుల గొంతులను నొక్కడమే అవుతుందని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలవల్ల రేవంత్ రెడ్డి,ప్రభుత్వం,బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా పరిణామాలు ఉంటాయని ఆయన తీవ్రంగా ఉంటుంది అని ఆయన హెచ్చరుంచారు.

### 26 నుంచి పెరగనున్న రైల్వే చార్జీలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22, (న్యూస్ పల్స్) భారతీయ రైల్వే టికెట్ ఛార్జీలు ఈ నెల 26 నుండి పెరగనున్నాయి. రైల్వే శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, ఈ పెంపు ఆర్డినరీ, నాన్-ఏసీ, ఏసీ క్లాసుల ప్రయాణికులపై భారం మోపనుంది. ఆర్డినరీ క్లాస్‌లో 215 కిలోమీటర్లు దాటి ప్రయాణించే వారికి కిలోమీటర్‌కు ఒక పైసా చొప్పున అదనపు ఛార్జీ వసూలు చేస్తారు. అయితే, 215 కిలోమీటర్లలోపు ప్రయాణించే ఆర్డినరీ క్లాస్ ప్రయాణికుల టికెట్ ఛార్జీలలో ఎటువంటి మార్పు ఉండదు. నాన్-ఏసీ మరియు ఏసీ క్లాసుల్లో, కిలోమీటర్‌కు రెండు పైసల చొప్పున టికెట్ ధర పెరుగుతుంది. నాన్-ఏసీ రైళ్లలో 500 కిలోమీటర్లు దాటిన ప్రయాణాలకు అదనంగా 10 రూపాయల భారం పడనుంది.

## వేణుగోపాల చారిని కలిసిన హ్యూమన్ రైట్స్ నేషనల్ పొలిటికల్ చైర్మన్ వీరబొమ్మ రమేష్



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ డిసెంబర్ 22 ;మాజీ కేంద్ర విద్యుత్ మరియు సాంప్రదాయేతర ఇంధన శాఖ మంత్రిగా మరియు వ్యవసాయ మంత్రి సముద్రాల వేణుగోపాల చారిని హ్యూమన్ రైట్స్ నేషనల్ పొలిటికల్ చైర్మన్ వీరబొమ్మ రమేష్ సోమవారం ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ శ్రీధర్ తో కలిసి వేణుగోపాల చారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.వవ సందర్భంగా ఆయనను శాలువాతో ఘననగా సత్కరించారు.

## బోడం పహాడ్ సర్పంచ్, ఉపసర్పంచ్ లను ఘనంగా సన్మానం



రంగారెడ్డి జిల్లాడిసెంబర్ 22(ఎక్స్ ప్రెస్ న్యూస్ ).రంగారెడ్డి జిల్లాలో లోని బోడం పహాడ్ గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య, ఉపసర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ లను ప్రముఖ సంఘ సేవకుడు కాషా మొల్ల కృష్ణ, కొత్త పల్లి యాదయ్య తో కలిసి ఘనంగా సన్మానించారు. వీరితో పాటు వార్డ్ సభ్యులుగా గెలుపొందిన కే. చంద్రకళ, కే. సువర్ణ, ఎస్ రాఘవేంద్ర, కె లావణ్య, సి. శ్రీనివాస్, కె. కృష్ణవేణి, కె. ఆనంద్ లను వీరువురు ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం లో ఉన్న సమస్యలు నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం ఉపసర్పంచ్ మాట్లాడుతూ గ్రామభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూతను అందించాలన్నారు.

## సర్పంచ్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో విచిత్ర పరిస్థితి

### ఇద్దరు అభ్యర్థులు గెలిచినట్లుగా ధ్రువీకరణ పత్రాలు.. తలలు పట్టుకున్న అధికారులు




మహబూబాబాద్ డిసెంబర్ 22 ;సర్పంచ్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో విచిత్ర పరిస్థితి ఎదురైంది. ఎన్నికల్లో పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు గెలిచినట్లుగా ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంతో గందరగోళం నెలకొంది. ప్రమాణస్వీకారానికి ఇద్దరు అభ్యర్థులు ఏర్పా చేసుకుని రావడంతో అధికారులు తలలు పట్టుకోవాల్సి వచ్చింది. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఇటీవల విడుదలైన ఫలితాల్లో దామరవంచ గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి స్వాతి మూడు ఓట్ల తేడాతో విజయం సాధించిందని తొలుత అధికారులు ప్రకటించారు. ఆమెకు గెలుపు ధ్రువీకరణ పత్రం కూడా అందజేశారు. అయితే స్వాతికి గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేసిన అరగంట తర్వాత కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సుజాత ఒక్క ఓటు తేడాతో గెలిచిందని ప్రకటిస్తూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరోసారి ఫలితాన్ని వెల్లడించారు. సుజాతకు కూడా గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేశారు.దీంతో ఇద్దరు అభ్యర్థులు కూడా ప్రమాణస్వీకారానికి భారీగా ఏర్పాట్లు చేసుకున్నారు. తమ బంధువులు, సన్నిహితులను ఆహ్వానించారు. అయితే ప్రమాణస్వీకారానికి ఇద్దరు అభ్యర్థులు రావడంతో అధికారులు షాకయ్యారు. దీంతో ఎవరు నిజమైన సర్పంచ్ అన్నది తెలియక అధికారులు తలలు పట్టుకున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిఈ ఘటన ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది.

# సమాజంలో ఉన్న వ్యవస్థ లో మార్పు రావాలి

### ప్రజాపాలన, పరివార్తన అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తలు ప్రేమపురాణం అనే పుస్తకావిష్కరణ




**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ డిసెంబర్ 22 ;ప్రజాపాలన, పరివార్తన అనే అంశం పై ఆచార్య డి ఎమ్ రవిప్రసాద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం తన కార్యాలయం లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రొఫెసర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న విభేదాల కారణంగా మనం వెనుక పడి ఉన్నామని, కాగా ప్రజలు పాలకులను నిలదీసినపుడే వారిలో చలనం వస్తుందని అన్నారు. అనంతరం ఆచార్య రవిప్రసాద్ మాట్లాడుతూ ముందుగా సమాజంలో ఉన్న వ్యవస్థ లో మార్పు రావాలి, ప్రతి ఒక్కరు సమాజం కొరకు,, మన భవిష్యత్ కొరకు ఎం చేయాలి అనే ఆలోచన ఉన్నపుడే మార్పు వస్తుంది. అనంతరం ఆచార్య రవిప్రసాద్ రచించిన ప్రేమపురాణం అనే పుస్తకాని అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకుడు, సామజిక వేత్త కాషామొల్ల కృష్ణ మాట్లాడుతూ సమాజం లో వస్తున్న కుల తత్వ, విభేదాల వల్ల మార్పు రాదు, సృష్టి లో ప్రధాన మైన పాత్ర ప్రేమ అనే పదం దీన్ని మనం ఎంత పొగిడిన తక్కువే ఆచార్య రవిప్రసాద్ రచించిన ప్రేమపురాణం అనే పుస్తకం వల్ల జనాలో మార్పు తప్పక వస్తుందన్నారు. ఈ సమావేశంలో పలువురు వక్తలు, విద్యావేత్తలు. ప్రముఖ సంఘ సేవకుడు, బిల్డర్. ఇ. వెంకటస్వామిగౌడ్, నాయవాది ప్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలోని కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా మరో ప్రపంచ రికార్డు






హైదరాబాద్ డిసెంబర్ 22 ;బేగంపేటలోని కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా మరో ప్రపంచ రికార్డుకు సిద్ధమైంది. ఇప్పటికే ఐదు 5 రికార్డులు సాధించిన సంస్థ ఇప్పుడు మరో రికార్డు పై దృష్టి పెట్టింది. పూర్వ కాలం మన తాతలు ముత్తాతలు తయారు చేసిన సంప్రదాయ వంటకాలను నేటి తరం విద్యార్థులు తయారుచేసి ఔరా అనిపించారు. కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన వంటకాలు మాత్రమే కాదు...దేశములోని వివిధ రాష్ట్రాలలో ఉన్న ప్రసిద్ధి వంటకాలను తయారు చేశారు. క్రిస్మస్ సందర్భంగా పరంపరగాట పాక కళ పేరుతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 104 వంటకాలను, 104 మంది విద్యార్థులు విద్యార్థులు తయారు చేయడం విశేషం. ఆ రోజుల్లో ఏ విధంగా వంటకాలు తయారు చేశారో... ఆ విధంగానే చేయడం మరో విశేషం.ఇందులో ఎలాంటి గ్యాస్ స్టవ్ వినియోగించకుండా ....కేవలం కట్టెల పొయ్యి, పొట్టు పొయ్యి మట్టి పోయి ఇసుక తో వంట చేయడం.... ఇలా అనాడు మన పూర్వీకులు చేసిన విధానం మన కళ్ళముందు ప్రత్యక్షంగా చూపించారు. ఇలా ఇప్పటి వరకు ప్రపంచంలో ఒకే సారి వందకు పైన....ఏకకాలంలో వందమంది కి పైగా వంటకాలను చేయలేదని కలినరీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ సుధాకర్ రావు తెలిపారు. మన పూర్వీకులు ఆయిల్ లేకుండానే వంటకాలను అద్భుతంగా తయారు చేశారని... ఆనాటి ఆ వంటకాలను నేటి యువతరం రీసెర్చ్ చేసి తయారు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇప్పటికే పలు రికార్డులు వచ్చాయని....ఈ రికార్డు సైతం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలకు చెందిన చెఫ్ మాస్టర్స్ తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలను విధానాన్ని చూసి విద్యార్థులను అభినందించారు.



# ఔను...వాళ్లిద్దరూ కలిసిపోయారా...



కడప, డిసెంబర్ 22,ఆస్తులు, ఇంకా అనేక రకాల వివాదాలతో కొంతకాలంగా ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటున్నది. రాజకీయంగా షర్మిల జగన్మోహన్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా వింగ్ కూడా షర్మిల మీద రాయడానికి వీలు లేని భాషలో ఆరోపణలు చేస్తున్నారు.జగన్, షర్మిల మధ్య ఆస్తుల వివాదాలు కొనసాగుతున్నాయి.. ఇప్పటికే షర్మిల అనేక సందర్భాలలో జగన్మోహన్ రెడ్డికి నోటీసులు పంపించారు. జగన్ కూడా అదే పని చేశారు. షర్మిల తనయుడి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరైన జగన్.. పెళ్లికి మాత్రం వెళ్ళలేదు. దీంతో వారిద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగిపోయాయి. రెండు మూడు సంవత్సరాలుగా ఈ ఇద్దరి మధ్య ఉన్న దూరం అసలైన వైఎస్సార్ అభిమానులను బాధపెడుతోంది. తప్పు ఎవరిది, కారణం ఏమిటి అన్నది వేరే విషయం అయినా, ఒకప్పుడు కలిసి రాజకీయంగా ప్రయాణించిన అన్నా చెల్లెళ్లు ఇలా విడివిడిగా ఉండటం వారికి నచ్చడం లేదు. ఎప్పటికైనా ఈ కుటుంబం మళ్లీ ఒక్కటవ్వాలని, పరస్పర విభేదాలు పక్కన పెట్టాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు.సాధారణంగా "నీటి కంటే రక్తం చిక్కన" అనే మాట రాజకీయాల్లో కూడా చాలాసార్లు నిజమైంది. గతంలో తీవ్రంగా విభేదించిన రాజకీయ నేతలు, కుటుంబ సభ్యులు కాలక్రమంలో మళ్లీ కలిసిన సందర్భాలు ఉన్నాయి. ఆ కోణంలో చూస్తే జగన్, షర్మిల కూడా భవిష్యత్తులో కలిసే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే అది ఎప్పుడు జరుగుతుందన్నది మాత్రం ఎవరూ స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. ఇద్దరూ తమ తమ అభిప్రాయాల్లో గట్టి పట్టుదలతో ఉండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఇటీవల ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో కడప జిల్లాకు చెందిన వైసీపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆయన మాట్లాడుతూ జగన్‌కు తన చెల్లెలంటే ప్రత్యేక అభిమానం ఉందని, కుటుంబాన్ని ఎప్పుడూ గొప్పగా భావించే వ్యక్తి అని తెలిపారు. తాను జగన్‌ను దగ్గరగా చూశానని, ఆయన ఎప్పుడూ కావాలని తప్పులు చేసే మనిషి కాదని అన్నారు. తన అనుభవం ప్రకారం జగన్ ఇతరులకు మేలు చేయాలనే ఆలోచనతోనే పనిచేస్తారని వ్యాఖ్యానించారు. అందుకే అన్నా చెల్లెళ్లు మళ్లీ కలిసే అవకాశాన్ని కొట్టిపారేయలేమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా షర్మిల ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆమె ప్రధానంగా అధికార కూటమిపైనే విమర్శలు చేస్తూ వస్తున్నారు. జగన్ గురించి కానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి కానీ ఆమె బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం లేదు. ఒక రాజకీయ పార్టీ నేతగా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని విమర్శించడం సహజమేనని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. గతంలో వైసీపీపై తీవ్ర విమర్శలు చేసిన షర్మిల ఇప్పుడు వైఖరిలో మార్పు చూపుతున్నారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.మొత్తంగా చూస్తే, జగన్?షర్మిల మళ్లీ కలవాలని కోరుకునే భావన రాజకీయాల్లోనూ, ప్రజల్లోనూ ఉంది. అలాంటి పరిణామం జరిగితే అది సానుకూల మార్పుగా భావిస్తారు. ఇది సాధ్యమవుతుందా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి. కానీ ఈ అంశం చర్చలో ఉండటం మాత్రం ఆ కుటుంబంపై ఉన్న అభిమానం ఎంత బలంగా ఉందో చెప్పే సంకేతంగా కనిపిస్తోంది.వీరిద్దరి మధ్య ఆగాదాన్ని పూడ్చడానికి చాలామంది ప్రయత్నాలు చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.. అయితే ఇప్పుడు షర్మిల, జగన్ కలిసిపోయారని కొంతమంది రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. జగన్మోహన్ రెడ్డి జన్మదినం.. ఈ సందర్భంగా సోదరి షర్మిల సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో రాజకీయ విశ్లేషకులు వారిద్దరు కలిసిపోయారని ప్రచారం చేస్తున్నారు. జగన్ పుట్టినరోజు కాబట్టి.. పైగా మాజీ ముఖ్యమంత్రి కాబట్టి షర్మిల సోషల్ మీడియా వేదిక శుభాకాంక్షలు తెలియజేశారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. వారిద్దరూ కలిసి పోలేదని.. సోదరుడు కాబట్టి.. అందులోనూ అతడి జన్మదినం కాబట్టి షర్మిల శుభాకాంక్షలు తెలియజేశారని వారు గుర్తు చేస్తున్నారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా సోషల్ మీడియా వేదికగా జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని.. ప్రజాసేవలో నిమగ్నమై ఉండాలని సోషల్ మీడియా వేదికగా పవన్ కళ్యాణ్ కోరారు.. పవన్ కళ్యాణ్, షర్మిల చేసిన ట్వీట్లు ప్రస్తుతం ఏపీ రాజకీయాలలో సంచలనంగా మారాయి.మరోవైపు వైసీపీ నాయకులు ఏపీవ్యాప్తంగా జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రక్తదానాలు.. రోగులకు ఆహారం పంపిణీ.. దుస్తుల అందజేత వంటి కార్యక్రమాలను చేస్తున్నారు.. ప్రపంచ దేశాలలో ఉన్న వైసిపి నాయకులు కూడా జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. షర్మిల, పవన్ మాత్రమే కాకుండా.. ఇంకా చాలామంది రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుధ్యంపై దృష్టి సారించాలి.

## ఆసుపత్రి వార్డుల్లో ఆహారం తింటే కఠిన చర్యలు..

## ఆసుపత్రి సిబ్బంది, రోగుల సహాయకులకు నిర్ధేశిత ప్రదేశాల లో భోజన వసతి.

## ఐసీయూలు, ఆపరేషన్ థియేటర్ల వద్ద ఇనుప జాలీలు, సీలింగ్ లను ఏర్పాటు.

## పారిశుధ్యం పర్యవేక్షణకు ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ విధానం.

## వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్దిష్టమైన విధానాల అమలుకు డీఎంఈ మార్గదర్శకాలు.

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సురక్షితమైన, స్వస్థత చేకూర్చే పవిత్ర నిలయాలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుధ్యం, భద్రత, ముఖ్యంగా ఎలుకలు, కీటకాల నియంత్రణ కోసం ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐహెచ్ఎఫ్ఎంఎస్) విధానాన్ని మరింత పటిష్టం చేస్తూ వైద్య విద్య డైరెక్టర్ (డిఎంఈ) డా. నరేంద్ర కుమార్ తాజాగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణాల్లో ఎలుకల సమస్యను పూర్తిగా అరికట్టేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యకు మూలం అదే..ప్రభుత్వ ఆసుపత్రులలో ఎలుకల సమస్య తలెత్తడానికి ప్రధాన కారణం నిర్దేశించిన ప్రదేశాల్లో



కాకుండా వార్డుల వద్దే ఆహారం వండటం, నిల్వ చేయడం మరియు భుజించడమేనని అధికారులు గుర్తించారు. రోగుల సహాయకులు మిగిలిపోయిన ఆహారాన్ని బహిరంగ ప్రదేశాల్లో పారవేయడం, తెరిచి ఉన్న మురుగు కాలువలు ఎలుకల పెరుగుదలకు కారణమవుతున్నాయి. ఆసుపత్రులలో పారిశుధ్యం పై ప్రభుత్వం ఈ క్రింది కఠిన నిబంధనలను అమలులోకి తెచ్చింది:ప్రభుత్వం చేపడుతున్న కఠిన చర్యలు: పకడ్బందీగా సీలింగ్: ఆసుపత్రి భవనాల పగుళ్లు, రంధ్రాలను పటిష్టమైన మెటీరియల్‌తో మూసివేయాలని ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్లు (ఓటీ), ఐసీయూలు (ఐసియు), లేబర్ రూమ్‌లలో ఎటువంటి ఖాళీలు లేకుండా చర్యలను చేపట్టాలని సూచించారు. ఇనుప జాలీల ఏర్పాటు: కిటికీలు, వెంటిలేటర్లు, డ్రైనేజ్ పైపులు మరియు సర్వీస్ డక్ట్‌లకు నాణ్యమైన ఇనుప జాలీలను (దోమతెర వంటివి) అమర్చాలని ఆసుపత్రుల ఛాదుల్లకు సూచనలు జారీ చేశారు. వార్డుల్లో భోజనం నిషిద్ధం: వార్డుల్లో రోగుల సహాయకులు ఆహారం వండుకోవడాన్ని, తినడాన్ని కఠినంగా నిషేధిస్తూ . భోజనాలను కేవలం నిర్దేశించిన ప్రదేశాలలో పరిమితం చేయాలని నిబంధనలను కఠిన తరం చేయడం జరిగింది. వ్యర్థాల నిర్వహణ: అన్ని వార్డులలో మూత ఉన్న చెత్త డబ్బాలను (ఙ్రీశీంవ ఛీఱఅం) ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని డి ఎమ్ ఈ ఆదేశించారు. అవగాహన కార్యక్రమాలు: ఆసుపత్రిలో పారిశుధ్యం పాటించేలా బహుభాషా సూచికలు, పైబులు ద్వారా రోగులకు, వారి సహాయకులకు నిరంతరం అవగాహన కల్పించాలని కోరారు. ఎరలు, బోన్లు: లైసెన్స్ పొందిన ఏజెన్సీల ద్వారా నిర్దిష్ట కాలవ్యవధులలో ఎరలు వేయడం (దీుఱ‌అఙ్ఱ), బోన్లు (ఉటీజూజూఱఅఙ్ఱ) ఏర్పాటు చేయడం వంటి చర్యలను నిరంతరం కొనసాగాలని సూచించారు.నిరంతర పర్యవేక్షణ - జవాబుదారీతనం:ప్రతి ఆసుపత్రిలో హాస్పిటల్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ (ఊఎజజ) చర్యలను పర్యవేక్షిస్తూ పెస్ట్ కంట్రోల్ లాగ్‌బుక్‌ను నిర్వహించాలన్నారు. పారిశుధ్య సిబ్బంది ఎలుకల ఉనికిని గుర్తిస్తూ అధికారులకు ఎప్పటికప్పుడు నివేదిస్తారు. అత్యంత కీలక విభాగాలైన ఐసీయూలు, ల్యాబ్‌లు, వంటశాలల బాధ్యతను ఆయా యూనిట్ హెడ్లు, సూపరింటెండెంట్లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రతి నెలా నిర్వహించే హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాల్లో పారిశుధ్యం పై పురోగతి సమీలను నిర్దేశించారు.రోగుల ఆరోగ్య భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు వైద్య విద్య డైరెక్టర్ డా. నరేంద్ర కుమార్ చర్యలు చేపట్టుతున్నామన్నారు.

## తిరుమల కొండకు మరో మణిహారం

తిరుమల, డిసెంబర్ 22, (న్యూస్ పల్స్) కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల కొండలకు మరో మణిహారం చేరనుంది. భారత సాంప్రదాయ వైద్యానికి ప్రాణం పోసే ఔషధ మొక్కల సంరక్షణ లక్ష్యంగా తిరుమలలో టీటీడీ రూ.4.25 కోట్లతో దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అరుదైన, అంతరించిపోతున్న ఔషధ మొక్కలకు నిలయంగా ఉన్న శేషాచలం అడవులకు జీవనాడిగా దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది.ఔషధ మొక్కలను సంరక్షిస్తూ, ప్రజలకు పరిచయం చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ లక్ష్యాలకు దివ్య ఔషధ వనం తోడ్పడనుంది. దక్షిణ భారతదేశంలోనే ఈ తరహాలో రూపొందనున్న ఈ ఔషధ వనం భక్తులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.టీటీడీ ఏర్పాటు చేయనున్న దివ్య ఔషధ వనంలో దేహ చికిత్స వనం, సుగంధ వనం, ప్రసాద వనం, జీవరాశి వనం, పవిత్ర వనం, పూజా ద్రవ్య వనం, కల్పవృక్ష ధామం, ఔషధ కుండ్, మూలికా వనం, ఋతు వనం, విశిష్ట వృక్ష వనం, ఔషధ మొక్కలు వంటి 13 రకాల ప్రత్యేక థీమ్ ఆధారిత విభాగాలు ఏర్పాటు చేయనున్నారు.తిరుమలలోని జీఎన్సీ టోల్ గేట్ కు సమీపంలో దిగువ, ఎగువ ఘాట్ రోడ్లకు మధ్యలో ఉన్న 3.90 ఎకరాల స్థలంలో ఈ దివ్య ఔషధ వనం అభివృద్ధి చేసేందుకు టీటీడీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

# రెండో బిడ్డ ఉంటే ప్రభుత్వ ప్రోత్సహకం

విజయవాడ, డిసెంబర్ 22, ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ లో ఇకపై రెండో శిశువుకు జన్మనిస్తే ప్రోత్సాహకాలు ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో జనాభా తగ్గుతుండటంతో ఈ రకమైన నిర్ణయాన్ని త్వరలోనే చంద్రబాబు తీసుకుంటారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. దేశంలోనే కాదు.. ఏపీలోనూ అందులో దక్షిణాది రాష్ట్రాల్లో గత కొన్నిరోజులుగా జనాభా సంఖ్య తగ్గుతూ వస్తుంది. దీంతో ఏపీ ప్రభుత్వం రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచనలో ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ లో వృద్ధుల జనాభా పెరగడంతో పాటు సంతానోత్పత్తి రేటు తగ్గడం ఆందోళన కలిగిస్తుంది.ఇదే విషయాన్ని చంద్రబాబు పదే పదే అనేక బహిరంగ సభల్లో ప్రస్తావిస్తున్నారు. ప్రతి వారు ఇద్దరు లేదా ముగ్గురు సంతానాన్ని కలిగి ఉండాలని చెబుతూ వస్తున్నారు. అయితే పెరుగుతున్న ఖర్చులు, ఆర్థిక భారం దృష్ట్యా చాలా మంది సింగిల్ శిశువుకే పరిమితమవుతున్నారు. దీంతో పాటు సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ సెంటర్లను కూడా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీని మార్చుకుని చంద్రబాబు ఆ దిశగా త్వరలోనే కీలక ప్రకటన చేయనున్నారని తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది.రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు ఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ అధికారి వెల్లడించారు. ఇటీవల అమరావతిలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు. జాతీయ సగటు 28.4 ఏళ్లతో పోలిస్తే, ఏపీలో సగటు వయసు 32.5 ఏళ్లుగా ఉందని, ఇది రాష్ట్రం వేగంగా వృద్ధాప్యం వైపు వెళ్తోందనడానికి సంకేతమని ఆయన వివరించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5కు పడిపోయిందని, ఇది సాధారణంగా ఉండాల్సిన 2.1 కంటే చాలా తక్కువని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, పనిచేయని వయసు జనాభా పెరుగుతోంది. ఇకపై పిల్లల్ని కనేలా కుటుంబాలను ప్రోత్సహించడంపైనే మన దృష్టి పెట్టాలనడం దీనిని సూచిస్తుంది

## ఇక యోగి ట్రీట్మెంటే సొల్యూషనా..

విజయవాడ, డిసెంబర్ 22, ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. భారీ మెజారిటీతో కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. అయితే, అధికారం కోల్పోయిన వైసీపీ మాత్రం ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రభుత్వంపై నిత్యం విమర్శలు గుప్పిస్తూనే ఉంది. ఈ క్రమంలో కూటమి నేతలు ఇస్తున్న కౌంటర్ల తీరు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో సాధారణంగా సంయమనం పాటిస్తుంటారు. కానీ, గత ప్రభుత్వ హయాంలో ఎదురైన చేదు అనుభవాల నేపథ్యంలో ఆయన కూడా ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. "తోక కత్తిరిస్తా", "గుండెల్లో నిద్రపోతా" వంటి డైలాగులు కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నప్పటికీ, విశ్లేషకుల దృష్టిలో ఇవి కేవలం మాటలకే పరిమితమవుతున్నాయనే అభిప్రాయం ఉంది.తాజాగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు మరింత దుమారం రేపాయి. "యూపీలో యోగి ఆదిత్యనాథ్ తరహా ట్రీట్మెంట్ ఇస్తాం", "కాళ్లు, చేతులు విరగ్గొడతాం" అని ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. అయితే, సోషల్ మీడియాలో నెటిజన్లు దీనిపై సెటైర్లు వేస్తున్నారు. "చట్టాన్ని అమలు చేసే అధికారం మీ చేతుల్లోనే ఉన్నప్పుడు, వార్నింగ్‌లు ఇవ్వడం ఎందుకు? నేరుగా చర్యలు తీసుకోవచ్చు కదా?" అనేది మెజారిటీ ప్రజల ప్రశ్న.

ప్రభుత్వ పెద్దల తీరుపై ప్రజల్లో ప్రధానంగా కొన్ని రకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఏదైనా చర్య తీసుకుంటే అది రాజకీయ కక్షసాధింపుగా ముద్ర పడుతుందనే భయం ప్రభుత్వంలో ఉందా? చట్టపరంగా పక్కా ఆధారాలు సేకరించడంలో జాప్యం జరుగుతోందా? అనే అనుమానం ఉంది. అదే సమయంలో వైసీపీ నేతలతో కూటమిలోని కొందరు కీలక నేతలు కుమ్మక్కు అయ్యారనే ఆరోపణలు సామాన్య ప్రజల్లో బలపడుతున్నాయి. అందుకే ఎంత రెచ్చగొట్టినా గట్టి చర్యలు తీసుకోవడం లేదని కొందరు విమర్శిస్తున్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, కక్షసాధింపు రాజకీయాలకు వెళ్తే పెట్టుబడులు రావేమోనన్న భావనతో చంద్రబాబు ఆచితూచి అడుగులు వేస్తున్నారా? అనే కోణం కూడా ఉంది.ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజం. కానీ, అసత్య ఆరోపణలు, వ్యక్తిత్వ హననం జరుగుతున్నప్పుడు ప్రభుత్వం తన దగ్గర ఉన్న చట్టపరమైన ఆయుధాలను వాడాల్సి ఉంటుంది. వ్యవస్థలను గాడిలో పెట్టడం అంటే కేవలం పాత పథకాల పేర్లు మార్చడం కాదు, తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టడం కూడా. "అధికారంలో ఉన్న వారు ప్రతిపక్షంలా మాట్లాడకూడదు. చట్టం తన పని తాను చేసుకుపోయేలా ఆదేశాలు ఇవ్వాలి. పదే పదే హెచ్చరికలు జారీ చేయడం వల్ల ప్రభుత్వ బలహీనత బయటపడుతుంది తప్ప, భయం పుట్టదు." అనేది రాజకీయ విశ్లేషకులు చెప్తున్న మాట.కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం చాలా పెద్దది. వైసీపీ నేతల విమర్శలకు సమాధానం మాటలతో కాకుండా, పారదర్శకమైన విచారణలు, చట్టబద్ధమైన చర్యల ద్వారా చెబితేనే ప్రభుత్వానికి మైలేజ్ పెరుగుతుంది. పవన్ కళ్యాణ్ అన్నట్లు 'యోగి ట్రీట్మెంట్' అంటే అది శారీరక హింస కాదు.. నేరం చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరనే భయం కల్పించడం. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు 'యాక్షన్ మోడ్'లోకి వెళ్తుందో వేచి చూడాలి.

# నెల్లూరులో అనిల్ మౌనం..దేనికి సంకేతం

నెల్లూరు, డిసెంబర్ 22, నెల్లూరు రాజకీయాలను ఒకప్పుడు శాసించిన వైసీపీ కీలక నేతగా గుర్తింపు పొందిన పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ప్రస్తుతం పూర్తిగా మౌనంగా ఉండడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా, బలమైన గ్రౌండ్ లీడర్‌గా పేరున్న అనిల్ రాజకీయంగా యాక్టివ్‌గా కనిపించకపోవడం వైసీపీకి ఇబ్బందికరంగా మారిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.ఇటీవల నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్‌గా ఉన్న స్రవంతి రాజీనామా చేయడం పెద్ద దుమారం రేపింది. ఈ పరిణామంతో ఆ పదవిని టీడీపీ దక్కించుకునే అవకాశాలు పెరిగాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇలాంటి కీలక సమయంలో వైసీపీ తరఫున బలమైన నాయకత్వం కనిపించకపోవడం పార్టీ బలహీనతను బయటపెడుతోందని విమర్శలు వస్తున్నాయి.పార్టీలో అనిల్ కుమార్ పాత్ర బలంగా ఉంటే మేయర్ రాజీనామా వరకు వ్యవహారం వెళ్లేదే కాదని వైసీపీ వర్గాల్లోనే చర్చ జరుగుతోంది. పార్టీ నాయకులను ఏకం చేయడం, సమస్యను ముందే చక్కదిద్దడం అనిల్ చేయగలిగేవారని పలువురు అభిప్రాయపడుతున్నారు. కానీ ఆయన నుంచి అలాంటి ప్రయత్నాలు కనిపించకపోవడంతో అసలు కారణం ఏమిటన్న ప్రశ్నలు మొదలయ్యాయి.గత ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసిన అనిల్ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత మళ్లీ నెల్లూరు నగర రాజకీయాలపై దృష్టి పెట్టాలని ఆయన భావించినా, పార్టీ నుంచి అధికారిక బాధ్యతలు మాత్రం ఇప్పటివరకు అప్పగించలేదు. ఈ అంశమే ఆయన నిరాశకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. పార్టీ శ్రేణులు కూడా అనిల్ వెంట నిలబడకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసిందిఉద్దేశపూర్వకంగానే పార్టీ తనను పక్కన పెట్టిందన్న భావన అనిల్ అనుచరుల్లో బలంగా ఉంది. వైసీపీ నుంచి బయటకు వెళ్లిన కొందరు నాయకుల పాత్ర కూడా దీనికి కారణమని ఆయన భావిస్తున్నట్టు సమాచారం. ఈ అంశాలపై పార్టీ అధిష్ఠానం స్పందించకపోవడం అనిల్ మౌనానికి మరో కారణంగా మారిందని అంటున్నారు.ఒకప్పుడు తన అనుమతి లేకుండా ఫ్లెక్సీలు కూడా కట్టలేని స్థితి ఉన్న నెల్లూరు సిటీ లో ఇప్పుడు తన మాటకు విలువ లేకపోవడం అనిల్‌కు తీవ్ర మనస్తాపాన్ని కలిగిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పైగా సొంత బాబాయి టీడీపీలో చేరడం రాజకీయంగా ఆయనకు మరింత ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితుల్లో అనిల్‌కు మళ్లీ ప్రాధాన్యం దక్కుతుందా, లేక నెల్లూరు రాజకీయాల్లో ఆయన పాత్ర ముగింపు దశకు చేరిందా అన్నది కాలమే నిర్ణయించాల్సి ఉంది. ప్రస్తుతం మాత్రం నెల్లూరు రాజకీయాల్లో అనిల్ ప్రభావం కనిపించడం లేదన్నది స్పష్టంగా అర్థమవుతోంది.

## భద్రాద్రిలో ఘనంగా అధ్యయనోత్సవాలు

భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం. శ్రీ సీతారామచంద్ర స్వామివారి వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి .ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా 2వ రోజు స్వామివారు కూర్మావతారంలో మస్తాభై భక్తులకు దర్శనమిచ్చారు.కూర్మావతార రూపుడైన స్వామివారిని ఆలయ గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి,అనంతరం మాడ వీధుల గుండా స్వామివారిని ఊరేగింపుగా మిథిలా స్టేడియం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్దకు వేదమంత్రాలు,కోలాటాల నడుమ ,మంగళ వాయిద్యాల నడుమ తోడ్కొని ఆలయ అర్చకులు,ఈఓ దామోదర్ రావు దంపతులు తీసుకువచ్చారు.

కూర్మావతారం విశిష్టత

దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా,వాసుకి అనే పామును తాడుగా చేసుకుని,అమృతం కోసం క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో,ఏ ఆధారం లేక మందర గిరి మునిగిపోగా,దేవతలు,రాక్షసుల ప్రార్థనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మునిగిపోయిన మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకుని పైకెత్తి సహాయపడ్డాడు.ఈ అవతారాన్ని దర్శించుట వలన శని,గ్రహ సంబంధమైన లోపాలు తొలగిపోతాయి అని భక్తుల విశ్వాసం.

# ఖాదీ, ఖాకీ వార్...

ఏలూరు, డిసెంబర్ 22, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, మాజీ ఏసీబీ చీఫ్, ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ మధ్య నెలకొన్న వివాదం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. గత ప్రభుత్వ హయాంలో రఘురామ కృష్ణరాజు అరెస్టు, కస్టడీలో చిత్రహింసల ఆరోపణల నేపథ్యంలో మొదలైన ఈ వివాదం, ఇప్పుడు డిప్యూటీ స్పీకర్ పదవి చుట్టూ తిరుగుతోంది. ఒక సిట్టింగ్ ఐపీఎస్ అధికారి, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిపై బహిరంగంగా విమర్శలు చేయడం, ఆయనకు శిక్ష పడటం ఖాయమని జోస్యం చెప్పడం సర్వీస్ రూల్స్ ఉల్లంఘన కిందకు వస్తుందా? అనే చర్చకు దారితీసిందికొన్ని రోజుల కిందట రఘురామ కృష్ణరాజుపై ఓ పోస్ట్ పెట్టిన పీవీ సునీల్ కుమార్, ఇవాళ ఏకంగా ఓ వీడియో విడుదల చేశారు. ఇందులో అనేక సంచలన వ్యాఖ్యలు చేశారు. బ్యాంకులను మోసం చేసిన కేసులో రఘురామ కృష్ణరాజుపై విచారణ జరుగుతోందని, ఈ కేసులో ఆయనకు యావజ్జీవ కారాగార శిక్ష పడటం ఖాయమని సునీల్ కుమార్ సోషల్ మీడియా వేదికగా జోస్యం చెప్పారు. ఒకవేళ పదవిలో ఉండగా ఆయన జైలుకు వెళ్తే అది రాష్ట్ర పరువుకు భంగమని, అందుకే వెంటనే ఆయన్ను డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, తాను కూడా ఎస్‌బీఐ ఖాతాదారుడినే కాబట్టి, ఈ బ్యాంకు మోసం కేసులో ఒక బాధితుడిగా 'ఇంప్లీడ్' అవుతానని ప్రకటించడం సంచలనం సృష్టించింది.ఒక ఐపీఎస్ అధికారిగా ఉంటూ, క్రియాశీల రాజకీయాల్లో ఉన్న వ్యక్తులపై లేదా రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం, 1968కు విరుద్ధమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఐపీఎస్ అధికారులు రాజకీయ అంశాలపై బహిరంగంగా స్పందించకూడదు. అసెంబ్లీ ద్వారా ఎంపికైన డిప్యూటీ స్పీకర్‌ను తొలగించాలని కోరడం పరోక్షంగా ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేయడమే అవుతుంది.

గతంలో రఘురామ వేసిన కేసుల వల్ల సునీల్ కుమార్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు దానికి ప్రతికారం తీర్చుకునే క్రమంలోనే ఆయన సర్వీస్ రూల్స్‌ను కూడా పక్కన పెట్టి మాట్లాడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయివైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో సీఐడీ చీఫ్‌గా ఉన్న సమయంలో రఘురామను అరెస్టు చేసినప్పుడు, సునీల్ కుమార్ అత్యుత్సాహం ప్రదర్శించారనే ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రఘురామ ఫిర్యాదు మేరకు సునీల్ కుమార్‌పై కేసులు కూడా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే "నేను రాష్ట్రం కోసమే మాట్లాడుతున్నాను" అని ఆయన ఇస్తున్న క్లారిటీని విశ్లేషకులు ఒక డిఫెన్స్ మెకానిజంగా చూస్తున్నారు.పీవీ సునీల్ కుమార్ వ్యాఖ్యలపై ప్రభుత్వం సీరియస్ అయ్యే అవకాశం ఉంది. సర్వీస్ నిబంధనలను అతిక్రమించినందుకు నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. విచారణలో ఉన్న కేసుల గురించి ముందే తీర్పును ప్రకటించడం, యావజ్జీవ శిక్ష పడుతుందని చెప్పడం న్యాయవ్యవస్థను కించపరచడమే అవుతుందనే వాదన కూడా ఉంది.

ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమే కానీ, బాధ్యతాయుతమైన ఖాకీ దుస్తుల్లో ఉండి శాసనసభ గౌరవాన్ని ప్రశ్నించడం ఏ మేరకు సమంజసమనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. రఘురామపై ఉన్న కేసులు న్యాయస్థానాల్లో తేలాల్సి ఉండగా, ముందే వీధి పోరాటానికి దిగడం సునీల్ కుమార్ వృత్తిగత భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# అర్ధం కానీ జగన్ వ్యూహం



తిరుపతి, డిసెంబర్ 22, రాజకీయంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం అత్యంత సాహసం కూడా. చాలా రకాల అంశాలు ప్రభావితం చేస్తాయి. ఈ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి డిఫెన్స్ లో పడిపోతున్నారు. ఏ నిర్ణయం కూడా సవ్యంగా తీసుకోలేకపోతున్నారు. మునుపటి దూకుడు ఆయనలో కనిపించడం లేదు. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ముఖ్యమంత్రి పదవి ఆశించారు జగన్మోహన్ రెడ్డి. ఆ పదవి ఇవ్వకపోయేసరికి పార్టీపై తిరుగుబాటు చేశారు. పార్టీ నుంచి బయటకు వచ్చేసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. అప్పట్లో ఢిల్లీ నుంచి గల్లీ వరకు అజయమైనా శక్తిగా ఉంది కాంగ్రెస్ పార్టీ. అయినా సరే ఆ శక్తిని ఢీకొట్టారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఇప్పుడు అంతటి శక్తిగా ఉన్న బిజెపిని చూసి మాత్రం భయపడి పోతున్నారు. ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోతున్నారు. స్నేహం కోసం వస్తున్న వారిని దూరం పెడుతున్నారు. ఇష్టమైన వారితో కలవలేక పోతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. భావోద్వేగాలను సైతం వ్యక్తం చేయలేని స్థితిలో ఉన్నారు.సాధారణంగా ప్రతిపక్షంలో ఉన్నవారికి ఏ చిన్నపాటి తోడు దొరికినా వదలరు. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి తోటి రాజకీయ పార్టీలను కలుపుకెళ్లే ప్రయత్నం చేయలేకపోతున్నారు. దానికి కారణం భారతీయ జనతా పార్టీ. జాతీయస్థాయిలో ఆ పార్టీకి ఎదురు నిలిచే ఏ పార్టీ కూడా నిలవడం లేదు. అందుకే జగన్ తన పార్టీ కోసం.. తన పార్టీ అస్తిత్వం కోసం బిజెపితో వ్యతిరేకత తెచ్చుకోవడం లేదు. చివరకు బిజెపిని వ్యతిరేకించే పార్టీలను దగ్గర చేసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఏపీలో మూడు పార్టీలు పొత్తులో ఉండగా.. మిగిలినవి కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఉనికి లేని పార్టీలు. తనకు తాను పెద్ద పార్టీగా చెప్పుకునే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాటిని కలుపు కెళ్లే సాహసం చేయడం లేదు. దానికి కారణం భారతీయ జనతా పార్టీ. ఆ పార్టీకి వ్యతిరేకంగా వెళ్లడమే కాదు.. ఆగ్రహం తెప్పించే ఏ పనికి కూడా జగన్మోహన్ రెడ్డి ముందుకు రావడం లేదు. అయితే జగన్మోహన్ రెడ్డి ని సింహం, ఢిల్లీని గడగడ లాడించిన నాయకుడు వంటి స్లొగన్స్ తో ఆకాశానికి ఎత్తేస్తుంటారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. కానీ ఇప్పుడు బీజేపీ విషయంలో తమ అధినేత అనుసరిస్తున్న వైఖరి వారికి సైతం మింగుడు పడడం లేదు.ఇటీవల ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనను తీవ్రతరం చేసింది. అదే అంశంపై సిపిఐ పోరాటం చేస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని అభినందిస్తోంది. అయితే సిపిఐ వైఖరి చూస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో అడుగులు వేయాలని అనిపిస్తుంది. కానీ జగన్మోహన్ రెడ్డి నుంచి ఎటువంటి పిలుపు లేదు కదా.. సంకేతాలు కూడా లేవు. ప్రజల్లో మార్పు ప్రారంభమైందని జగన్ అంచనాలు వేస్తున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న ధీమాతో ఉన్నారు. కానీ కొన్ని వర్గాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటేనే అసంతృప్తితో ఉన్నాయని.. ఆగ్రహంతో ఉన్నాయని తెలుసుకోలేకపోతున్నారు. 2024 ఎన్నికలకు ముందు చంద్రబాబు విషయంలో బిజెపి వైఖరి వేరేలా ఉండేది. ఎప్పుడైతే పవన్ ముందుకు వచ్చి టిడిపి తో పొత్తు ప్రకటన చేశారో.. క్రమేపి బిజెపి వైఖరిలో మార్పు వచ్చింది. ఇప్పుడు కూడా సిపిఐ ద్వారా మిగతా రాజకీయ పక్షాలను తన వైపు తెచ్చుకోవచ్చు జగన్మోహన్ రెడ్డి. కానీ బిజెపి విషయంలో వెనుకడుగు వేస్తున్నారు. ఇలా ఆలోచనకు వెళ్తే మాత్రం చాలా కష్టం.

# రైటర్స్ కధపై ఆసక్తికర చర్చ

## మోడీ తర్వాత ప్రధానిగా చంద్రబాబు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22, (న్యూస్ పల్స్) భారత రాజకీయాల్లో మోడీ తర్వాత ఎవరు? అనే ప్రశ్న ఎప్పుడూ ఆసక్తికరమే. అయితే, ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ ఇటీవల ప్రచురించిన కథనం ఈ చర్చను మరో మలుపు తిప్పింది. 2029 నాటికి ప్రధాని మోడీ వయస్సు 79 ఏళ్లకు చేరుతుందని, ఆ సమయంలో ఆయన క్రియాశీల రాజకీయాల నుండి తప్పుకుంటే వారసులెవరు అనే కోణంలో రాయిటర్స్ ఒక ఆసక్తికర విశ్లేషణను బయటపెట్టింది.రాయిటర్స్ అంచనా ప్రకారం, బిజెపిలో మోడీ తర్వాత అత్యంత శక్తివంతమైన నేతగా ఉన్న అమిత్ షా మొదటి వరుసలో ఉన్నారు. పార్టీ యంత్రాంగంపై ఆయనకున్న పట్టు, వ్యూహకర్తగా ఆయనకున్న గుర్తింపు దీనికి ప్రధాన కారణాలు. ఇక మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక నేతగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ పేరును కూడా రాయిటర్స్ పరిగణనలోకి తీసుకోవడం గమనార్హం. అయితే, క్షేత్రస్థాయిలో అత్యంత ప్రజాదరణ పొందిన, హిందుత్వ బ్రాండ్ అంబాసిడర్ గా పేరుగాంచిన యోగి ఆదిత్యనాథ్ పేరును రాయిటర్స్ విస్మరించడం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రంలో వరుస విజయాలు సాధిస్తూ, మోడీ తర్వాత అంతటి ఫాలోయింగ్ ఉన్న నేతను కాదని ఫడ్నవీస్ పేరును తెరపైకి తేవడం వెనుక రాయిటర్స్ లాజిక్ ఏంటన్నది ప్రశ్నార్థకంగా మారింది.. ప్రధాని రేసులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పేర్లను ప్రస్తావించడం. ఒకవేళ 2029లో బిజెపికి స్పష్టమైన మెజారిటీ రాకుండా, ఎన్డీయే కూటమిలోని ప్రాంతీయ పార్టీలు బలంగా ఉంటే, అప్పుడు దక్షిణాది నేతగా చంద్రబాబుకు అవకాశం దక్కవచ్చని రాయిటర్స్ అభిప్రాయపడింది. కానీ ఇక్కడ కొన్ని ప్రాథమిక వాస్తవాలను రాయిటర్స్ విస్మరించినట్లు కనిపిస్తోంది.

2029 నాటికి మోడీకి 79 ఏళ్లు వస్తాయని ఆయనను పక్కన పెడితే, చంద్రబాబు కూడా అదే వయస్సులో ఉంటారు. వాస్తవానికి మోడీ కంటే చంద్రబాబు 6 నెలలు పెద్ద. వయస్సు రీత్యా మోడీ తప్పుకుంటే, అంతకంటే పెద్దవారైన చంద్రబాబును బిజెపి అగ్రనాయకత్వం ఎలా అంగీకరిస్తుంది?. జాతీయ రాజకీయాల్లో బిజెపి నేడు అత్యంత శక్తివంతంగా ఉంది. గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్ వంటి హేమాహేమీలను కాదని, ఒక ప్రాంతీయ పార్టీ నేతకు ప్రధాని పీఠాన్ని అప్పగించే పరిస్థితి ప్రస్తుతం కనిపించడం లేదు.చంద్రబాబు కానీ, లోకేశ్ కానీ ఏనాడూ తమకు ప్రధాని కావాలనే ఆకాంక్ష ఉన్నట్లు ఎక్కడా వ్యక్తం చేయలేదు. "నా దృష్టి అంతా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పైనే" అని చంద్రబాబు పలుమార్లు స్పష్టం చేశారు. లోకేశ్ కూడా రాష్ట్ర రాజకీయాల్లోనే తన ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రాజకీయ వర్గాల్లో సాగుతున్న ప్రచారం ప్రకారం.. 2029లో కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వస్తే, చంద్రబాబుకు జాతీయ స్థాయిలో గౌరవప్రదమైన రాష్ట్రపతి లేదా గవర్నర్ వంటి పదవులు దక్కవచ్చని, ఆ సమయంలో రాష్ట్ర బాధ్యతలను లోకేశ్ కు అప్పగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. 'ప్రధాని పదవి' అనేది మాత్రం అతిశయోక్తిగానే తోస్తోంది.అంతర్జాతీయ మీడియా సంస్థలు ఒక్కోసారి క్షేత్రస్థాయి సమీకరణాలను వదిలేసి, కేవలం గణాంకాలు లేదా పాత రాజకీయ ముద్రల ఆధారంగా విశ్లేషణలు చేస్తుంటాయి. రాయిటర్స్ కథనం కూడా ఆ కోవలోకే వస్తుంది. దక్షిణాదిలో టీడీపీకున్న పట్టును గుర్తించిన రాయిటర్స్, దేశ ప్రధాని పదవి విషయంలో మాత్రం భారతీయ రాజకీయాల్లోని 'వయస్సు పరిమితులు', 'బిజెపి అంతర్గత పట్టు' వంటి కీలక అంశాలను సరిగ్గా అంచనా వేయలేకపోయిందనిపిస్తోంది. ఏది ఏమైనా, 2029కి ఇంకా చాలా సమయం ఉంది. పైగా తాను తప్పుకుంటానని మోడీ ఇంతవరకూ ప్రకటించలేదు. పార్టీ కూడా ఆయన్ను తప్పించే ఆలోచనలో లేదు. అయినా అప్పటి రాజకీయ పరిస్థితులు, బిజెపి బలాబలాలను బట్టి ఈ సమీకరణాలు ఎటువైపు అయినా మారవచ్చు.

# ఇమ్మాన్యుయేల్ కు బిగ్ బాస్ నుంచి 33 లక్షలు

హైదరాబాద్, డిసెంబర్ 22, బిగ్ బాస్ సీజన్ 9.. నరాలు తెగే ఉత్కంఠ మధ్య కళ్యాణ్ పడాలను విజేతగా ప్రకటించారు నాగార్జున. అయితే ఈ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్ లో ఆడియన్స్ సైతం అవాక్కయ్యేలా ఊహించినది జరిగింది అంటే అది ఇమ్మాన్యుయేల్ ఎలిమినేషన్ మాత్రమే. నిజానికి ఓటింగ్ ప్రకారం ఇమ్మూ టాప్ 3లో బయటకు రావాల్సింది. కానీ ఎవరూ ఊహించని విధంగా టాప్ 4లో బయటకు వచ్చేశాడు. దీంతో అందరూ షాకయ్యారు. మరోవైపు ఇమ్మూ అన్ ఫెయిర్ ఎలిమినేషన్ అంటూ నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు ఆడియన్స్. కమెడియన్ గా హౌస్ లోకి అడుగుపెట్టిన ఇమ్మూ.. కమెడియన్ అంటే కేవలం కామెడీ చేయడమే కాదని.. టాస్కులలోనూ దుమ్మురేపాడు. సీజన్ మొత్తంలో అత్యధిక టాస్కులు గెలిచిన వ్యక్తి సైతం ఇమ్మూనే. అలాగే హౌస్ లో మూడు సార్లు కెప్టెన్ అయ్యాడు. పది వారాలపాటు నామినేషన్స్ లేకపోయినా.. ఎక్కువగా ఓటింగ్ తెచ్చుకున్నాడు.ఇమ్మూ లేకపోతే ఈ సీజన్ 9 లేదు అనేట్టుగా తన కామెడీతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేశాడు. అలాగే తన ఆట తీరుతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. విన్నర్ కాకపోయినా.. టాప్ 3లో ఉంటాడని అందరూ అనుకున్నారు.

కానీ అసలు ఎవరూ అనుకోని విధంగా టాప్ 4లో ఎలిమినేట్ కావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఎలిమినేట్ తర్వాత ఇమ్మూ మాట్లాడుతూ.. బిగ్ బాస్ చాలా నేర్పించిందని.. చాలా వదులుకుని ఇక్కడికి వచ్చాను.. ఎలా ఉన్నా మనిషిలా ఉండాలని బిగ్ బాస్ నేర్పించిందని.. పేరెంట్స్ విలువ తెలిసేలా చేసిందని చెప్పుకొచ్చాడు.ఇదెలా ఉంటే.. ఇప్పుడు ఇమ్మూ బిగ్ బాస్ రెమ్యునరేషన్ గురించి నెట్టింట టాక్ నడుస్తుంది. ఇమ్మూకు రోజుకు రూ.35 వేల రెమ్యునరేషన్ ఇచ్చినట్లు సమాచారం. అంటే.. వారానికి రూ.2.25 లక్షలు తీసుకున్నారని.. మొత్తం 15 వారాలకు గానూ ఏకంగా రూ.33 లక్షల 75 వేల పారితోషికం తీసుకున్నట్లు సమాచారం. విన్నర్ కావాల్సిన ఇమ్మూ.. చివరకు టాప్ 3లోనూ లేకుండా ఎలిమినేట్ కావడంపై ఆడియన్స్ ఫైర్ అవుతున్నారు. అన్ ఫెయిర్ ఎలిమినేషన్ అంటూ నెట్టింట సీరియస్ అవుతున్నారు.

# టీ రేషన్ యాప్...

నిజామాబాద్, డిసెంబర్ 22, తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డ్ ఉన్నవారి సౌకర్యం కోసం 'టీ?రేషన్' అనే అత్యాధునిక మొబైల్ యాప్‌ను ఇటీవల ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా రేషన్ సేవలను ఇంటి నుంచే సులభంగా పరిశీలించవచ్చు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా. సాంకేతికత ఆధారంగా రూపొందించిన ఈ యాప్, పౌరులకు పారదర్శకతను, సౌలభ్యాన్ని అందిస్తుంది. ఈ యాప్ ప్రధాన లక్ష్యం ఏమిటంటే, రేషన్ షాపులకు వెళ్లి ఎదురుచూడాల్సిన ఇబ్బందులను తగ్గిస్తుంది. మొబైల్‌లోనే అన్ని వివరాలు కనిపిస్తాయి. సమయం, శ్రమ ఆదా అవుతాయి.'టీ?రేషన్' యాప్ లో అన్ని ముఖ్య సమాచారం తెలుగు భాషలో లభిస్తుంది, కాబట్టి గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు కూడా అర్థమవుతుంది. మీ రేషన్ కార్డు యాక్టివ్‌గా ఉందా లేదా సస్పెండెడ్‌గా ఉందా అనేది తక్షణం తెలుసుకోవచ్చు. కార్డు ఆధార్‌తో సరిగ్గా లింక్ అయిందా లేదా పెండింగ్‌లో ఉందా అని తిరిగి చూడవచ్చు. మీ రేషన్ డీలర్ సంప్రదింపు నంబర్, షాప్ అడ్రస్, లొకేషన్ మ్యాప్‌తో కలిపి చూడొచ్చు. నెలవారీ రేషన్ కోటా, ఇప్పటివరకు ఎంత సరుకు (బియ్యం, చనా దాలు మొదలైనవి) పొందారో, మిగిలిన మొత్తం అంతా క్లియర్‌గా కనిపిస్తాయి. మునుపటి నెలల డ్రా వివరాలు, కొత్త అప్‌డేట్‌ల గుర్తింపు నోటిఫికేషన్లు. ఈ ఫీచర్లు ఈ కేవైసీ ప్రక్రియలతో ముడిపడి ఉంటాయి, కాబట్టి డేటా కచ్చితంగా ఉంటుంది.యాప్‌ను ఉపయోగించడం చాలా సులభం. గూగుల్ ప్లే స్టోర్‌లో 'టీ?రేషన్' టైప్ చేసి శోధించండి. అధికారిక యాప్‌ను ఫ్రీగా ఇన్‌స్టాల్ చేయండి. మొదటిసారి ఓపెన్ చేసినప్పుడు మీ రేషన్ కార్డు నంబర్ లేదా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో లాగిన్ చేయండి. మొబైల్‌కు వచ్చే ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై చేయండి. లాగిన్ అయిన తర్వాత మెయిన్ స్క్రీన్‌లో అన్ని వివరాలు కనిపిస్తాయి. మెనూల ద్వారా స్పెసిఫిక్ సెక్షన్లకు వెళ్లవచ్చు. అండ్రాయిడ్, ఐఓఎ రెండింటిలోనూ త్వరలో అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. ఇంటర్నెట్ లేకపోతే ఆఫ్‌లైన్ మోడ్‌లో కూడా కొన్ని ఫీచర్లు పనిచేస్తాయి.ఈ యాప్ రేషన్ వ్యవస్థలో పారదర్శకతను బలోపేతం చేస్తుంది. లబ్ధిదారులు తమ కోటాను పూర్తిగా పొందుతున్నారా అని తనిఖీ చేసుకోవచ్చు, డీలర్లపై దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం లక్ష్యం పీడీఎస్(పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్)ను డిజిటల్‌గా మార్చడం. ఇది మహిళలు, రోజువారీ కూలీలు, గ్రామీణ ప్రజలకు మరింత సహాయకరం. ఏదైనా సమస్యలు ఉంటే యాప్‌లోనే ఫిర్యాదు చేయవచ్చు.తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌లో ముందంజలో ఉంది. ఇటీవల మీసేవా వాట్సాప్ ఆప్ ద్వారా సర్వీసులు ఆర్డర్ చేయడం, యూరియా యాప్ ద్వారా ఎరువులు ట్రాక్ చేయడం అందుబాటులోకి వచ్చాయి. 'టీ?రేషన్' కూడా ఇలాంటి డిజిటల్ పరివర్తనలో భాగం.

# కాంగ్రెస్ పార్టీలో పంచాయతీ సెగ..
# 16 మంది ఎమ్మెల్యేలపై సీరియస్..!!

హైదరాబాద్, డిసెంబర్ 22, తెలంగాణలో ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి ఒకవైపు విజయోత్సాహాన్ని ఇచ్చినా, మరోవైపు అంతర్గత లోపాలను ఎత్తిచూపాయి. క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును నిరూపించుకోవాల్సిన ఈ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంపై ఏఐసీసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ముఖ్యంగా సొంత నియోజకవర్గాల్లో పట్టు కోల్పోయిన 16 మంది ఎమ్మెల్యేలపై హైకమాండ్ ఆగ్రహం వ్యక్తం చేయడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఢిల్లీ నుంచి పార్టీ హైకమాండ్.. రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లతో అత్యవసర టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఈ చర్చల్లో ప్రధానంగా 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై చర్చ జరిగినట్లు సమాచారం. అధికారంలో ఉండి కూడా సగం స్థానాలకే పరిమితం కావడం చెంపపెట్టు వంటిదని అధిష్టానం అభిప్రాయపడింది. కనీసం 80 శాతం స్థానాలను గెలుచుకుంటేనే అది అసలైన అధికార బలమని హైకమాండ్ స్పష్టం చేసింది.చాలా చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పార్టీ నేతలే రెబెల్స్‌గా బరిలోకి దిగారు. వీరిని బుజ్జగించడంలో లేదా దారికి తెచ్చుకోవడంలో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ లు విఫలమయ్యారని పార్టీ గుర్తించింది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచామన్న ధీమాతో క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని, ఓటర్ల నాడిని పట్టించుకోకపోవడం కొందరు ఎమ్మెల్యేలకు శాపంగా మారింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఉన్న ప్రాంతాల్లోనే సర్పంచ్ అభ్యర్థులు ఓడిపోవడం వారి ప్రాబల్యానికి గండికొట్టింది. గ్రూపు రాజకీయాలు పార్టీ మూలాలనే దెబ్బతీశాయని విశ్లేషణలు వస్తున్నాయి.ఓటమి పాలైన లేదా తక్కువ మెజారిటీ వచ్చిన నియోజకవర్గాల ప్రతినిధుల నుంచి సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ వివరణ కోరారు. "పార్టీ గీత దాటకుండా పని చేయాలి.. సమన్వయం లేకపోతే భవిష్యత్తులో కఠిన నిర్ణయాలు ఉంటాయి" అని గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి అంటే క్షేత్రస్థాయిలో పునాదులు కదలడమేనని, ఇది రాబోయే మున్సిపల్ లేదా స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపుతుందని హైకమాండ్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.అధికార పార్టీకి సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని ఆధిక్యం ఉంటుంది. కానీ, ఈసారి 50 శాతం మార్కు దగ్గరే ఆగిపోవడం ప్రతిపక్షాలకు ఆయుధంగా మారింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లడంలో లోపం ఉందా? అనే కోణంలో పార్టీ సమీక్షించుకోవాల్సి ఉంది. పీసీసీ చీఫ్ మారిన తర్వాత జరిగిన మొదటి కీలక ఎన్నిక కావడంతో, కేడర్‌ను ఏకతాటిపైకి తేవడంలో ఇంకా కసరత్తు అవసరమనిపిస్తోంది.మొత్తానికి, పంచాయతీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ శ్రేణులకు ఒక మేల్కొలుపు లాంటివి. హైకమాండ్ సీరియస్ అవ్వడం ద్వారా ఎమ్మెల్యేలపై పని ఒత్తిడి పెరిగింది. రానున్న రోజుల్లో ఈ 16 మంది ఎమ్మెల్యేలు తమ పనితీరును మెరుగుపరుచుకోకపోతే, పార్టీలో క్రమశిక్షణ చర్యలు తప్పవనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 80 శాతం గెలుపు లక్ష్యాన్ని చేరుకోలేకపోవడం ద్వారా పార్టీ ఆశించిన క్లీన్ స్వీప్ కల నెరవేరలేదని చెప్పవచ్చు.

# వణుకున్న ఉత్తరభారతం

లక్నో, డిసెంబర్ 22, (న్యూస్ పల్స్0 ఉత్తర భారతం చలికి వణుకుతోంది. జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న మంచు చుక్కలు చూపిస్తోంది. ఎత్తైన భూభాగాల్లో హిమపాతం పెరిగి లోయలోని పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జలవనరులు ఉన్న ప్రాంతాల్లోనైతే పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. చలికి నీళ్లే గడ్డ కట్టుకుపోతున్నాయి. గుల్‌మార్గ్‌లోని స్కై రిసార్ట్, సోనామార్గ్, దూద్‌పత్రి సహా దక్షిణ, ఉత్తర కశ్మీర్‌లోని ఎత్తైన ప్రాంతాలలో భారీగా మంచు కురుస్తుండటంతో అక్కడి వాళ్లు గజగజ వణుకుతున్నారు.ఇటు కశ్మీర్ అంతటా పరుచుకున్న మంచు దుప్పటి ఓ వైపు పర్యాటకులను ఆకర్షిస్తుండగా.. మరోవైపు భారీగా మంచు పేరుకుపోయి పెద్ద సంఖ్యలో రోడ్లను మూసివేయడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాదు చలికి తోడు అక్కడక్కడా వర్షం కూడా కురుస్తుండటంతో కొండ చరియలు విరిగిపడుతున్నాయి. జమ్ము–శ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేశారు అధికారులు. రహదారిపై అడ్డంకులను తొలగించి రాకపోకలను పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టారు. రాబోయే రోజుల్లో మంచు తీవ్రత ఎక్కువయ్యే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అలాగే శీతాకాల పరిస్థితులపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలో ఆదివారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. భారీ హిమపాతాన్ని ఎదుర్కోవడం, రోడ్ క్లియరెన్స్, నిరంతర విద్యుత్తు సరఫరా, తాగునీటి లభ్యత వంటి వాటిపై దృష్టి సారించినట్లు సీఎం పేర్కొన్నారు.

# సెంటిమెంట్ రాజకీయాలనే నమ్ముకున్న కేసీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 22, చాలాకాలం తర్వాత గులాబీ దళపతి కేసీఆర్ తెలంగాణ భవన్ కు వచ్చారు.. కొంతకాలంగా వరుస ఓటములు ఎదుర్కొంటూ.. అంతర్గతంగా కూడా ఇబ్బంది పడుతున్న పార్టీకి జవసత్వం కల్పించాలని కెసిఆర్ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ క్షేత్రం నుంచి నేరుగా శనివారం రాత్రి నంది నగర్ వచ్చారు.. ఆ తర్వాత ఆదివారం భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ఇతర నాయకులతో సమావేశం నిర్వహించారు. ఏ అంశాలపై సమావేశం నిర్వహిస్తామో గులాబీ పార్టీ ముందుగానే మీడియాకు లీకులు ఇచ్చింది. దానికి తగ్గట్టుగానే ఆ పార్టీ అనుకూల మీడియా డబ్బాలు కొట్టింది.సమావేశంలో కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ మాటలను మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే తెలంగాణ రాష్ట్రం పాలిట శాపం అని కెసిఆర్ వ్యాఖ్యానించారు. సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి పాలమూరు జిల్లా వివక్షకు గురైందని ఆరోపించారు. పాలమూరు జిల్లాకు రావాల్సిన నీళ్లు ఇప్పటికీ రావడంలేదని.. పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు 174 టీఎంసీల నీళ్లు రావాలని, కానీ అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఆర్సీ యాక్ట్ ప్రకారం కూడా అదే అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వాస్తవానికి పాలమూరు, రంగారెడ్డి జిల్లాల కోణంలో మాట్లాడితే పెద్దగా ఇబ్బంది ఉండేది కాదు. కానీ ఎప్పుడైతే ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటే.. తెలంగాణ రాష్ట్రానికి అతిపెద్ద అన్యాయమని కెసిఆర్ అనడంతో ఒక్కసారిగా చర్చ మొదలైంది.గులాబీ పార్టీ మొదటి నుంచి కూడా సెంటిమెంట్ రాజకీయాలను మాత్రమే నమ్ముకుంది. 2014, 2018 ఎన్నికల్లో సెంటిమెంట్ రగిలించి అధికారాన్ని దక్కించుకుంది. 2023లో ఈ పాచిక పారలేదు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో స్వయంగా కేసీఆర్ వచ్చి ప్రచారం చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఆ పార్టీ చరిత్రలో తొలిసారిగా 0 ఎంపీ సీట్లను దక్కించుకుంది. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో.. అంతకుముందు జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా గులాబీ పార్టీ దారుణమైన ఫలితాలను చవిచూసింది. పంచాయతీ ఎన్నికల్లో కూడా గులాబీ పార్టీ అనుకున్న స్థాయిలో స్థానాలు రాలేదు.మరికొద్ది రోజుల్లో జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో గులాబీ దళపతి రంగంలోకి వచ్చారు. భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు.."ఒకప్పుడు యూరియా ఇంటికి, చేరు వద్దకు వచ్చేది. ఇప్పుడు కుటుంబమంతా లైన్లో నిలబడే పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రకటించకపోగా ఉన్న వాటిని ఆపేసింది. రాష్ట్రంలో ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గిపోయింది. రైతులను ఆదుకోవడానికి.. వారి పొలాలకు నీరును అందించడానికి నిర్మించిన చెక్ డ్యాములు కూడా పేల్చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో గులాబీ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించింది. ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. గర్వంగా ఎగిరే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు బుద్ధి చెప్పారు. మేము అధికారంలో ఉన్నప్పుడు అహంకారం ప్రదర్శించలేదు. పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలయితే గులాబీ పార్టీ సత్తా తెలిసేది. నన్ను తిట్టడం, చావాలని శాపాలు పెట్టడమే ఈ ప్రభుత్వ విధానమని" కెసిఆర్ పేర్కొన్నారు.చాలా రోజుల తర్వాత పార్టీ రాష్ట్ర కార్యాలయంలోకి వచ్చిన కేసీఆర్.. చాలా విషయాలు మాట్లాడతారని అందరూ అనుకున్నారు.. కానీ ఆయన సెంటిమెంట్ రాజకీయాలని మళ్ళీ నమ్ముకున్నారు. అయితే ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో వాతావరణం ఒకప్పటి మాదిరిగా లేదు.. అక్కడివాళ్ళు ఇక్కడ.. ఇక్కడి వాళ్ళు అక్కడ రకరకాల వ్యాపారాలు చేస్తున్నారు.

ప్రజలు కూడా స్నేహభావంతోనే ఉన్నారు. 2023 లో ఎన్నికలు జరిగే ఒకరోజు ముందు నాగార్జునసాగర్ డ్యాం మీద ఏపీ పోలీసులు ఎంతటి హంగామా చేశారో అందరికీ తెలుసు. అప్పుడే తెలంగాణ ప్రజలు తమ మనోగతాన్ని ఓటు రూపంలో వెల్లడించారు. అలాంటప్పుడు ఇప్పుడు కేసీఆర్ ఏపీ ఏర్పాటు తెలంగాణ శాతం అనే మాటలను ప్రజలు ఎంతవరకు నమ్ముతారనేది వేచి చూడాల్సి ఉంది.

# మధ్య తరగతి వారి కోసం గచ్చిబౌలిలో ఇళ్లు

హైదరాబాద్, డిసెంబర్ 22, పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతిల్లు ఒక కల. అందులో హైదరాబాద్ వంటి నగరంలో సొంతిల్లు ఉంటే అది చాలు. అదీ గచ్చిబౌలిలో ఇల్లు తక్కువ ధరకు లభిస్తే అంతకంటే ఏంకావాలి? అందుకోసమే తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పేద, మధ్యతరగతి ప్రజల కోసం సింగిల్ బెడ్ రూం ఇళ్లను అందుబాటులోకి తెచ్చింది. సింగిల్ బెడ్ రూం ఇళ్లను తెలంగాణలోని ముఖ్యమైన ప్రాంతాల్లో విక్రయించేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈవేలం ద్వారా ఈ గృహాలను సొంతం చేసుకునే వీలుంది.ప్రధానంగా హైదరాబాద్ వంటి నగరంలో అదీ గచ్చిబౌలి లో ఒక చిన్న ఇల్లు ఉన్నా చాలు. ఇక జీవితం స్థిరపడిపోయినట్లే. అందుకే లోయర్ ఇన్ కమ్ గ్రూపుల వారి కోసం తీపికబురు చెప్పింది. హైదరాబాద్ తో పాటు ఖమ్మం, వరంగల్ లోని 339 ఫ్లాట్లను అందుబాటులోకి తెచ్చింది. తక్కువ మొత్తంతో ఈ ఫ్లాట్లను కొనుగోలు చేసే వీలుంది. ఇరవై ఆరు లక్షల నుంచి ముప్పయి లక్షలలోపు చెల్లించి ఫ్లాట్ ను సొంతం చేసుకునే వీలుంది. తెలంగాణ హౌసింగ్ బోర్డు ఈ మేరకు పత్రికల్లోనూ ప్రకటన జారీ చేసింది. అయితే నెలకు యాభై వేల రూపాయలు లోపు ఉన్నవారు మాత్రమే ఈ ఇంటిని సొంతం చేసుకోవడానికి అర్హులు.తెలంగాణ హౌసింగ్ బోర్డు వీటిని నిర్మించింది. ఇందులో ఖాళీగా ఉన్న 339 ఫ్లాట్లను విక్రయించేందుకు వేలం నిర్వహిస్తుంది. గచ్చిబౌలిలో 111 ఫ్లాట్లు ఉన్నాయి. వరంగల్ లో 102, ఖమ్మంలో 126 ఫ్లాట్లు అందుబాటులో ఉన్నాయని, ఇవన్నీ ప్రైమ్ ఏరియాలోనే అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. అయితేవీటిని కొనుగోలు చేయడానికి గడువును కూడా విధించింది. 540 – 620 చదరపు అడుగుల్లో వీటిని నిర్మించారు. ఒక చిన్న కుటుంబానికి ఈ ఇళ్లు సరిపోతాయని,భవిష్యత్ బాగుంటుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది.గచ్చిబౌలిలో ఫ్లాట్ల ధర 26 లక్షల నుంచి 36.20 లక్షలవరకూ నిర్ణయించింది. వరంగల్ లో 19 నుంచి 21.50 లక్షలకు, ఖమ్మంలో 11.25 లక్షలకు మాత్రమే విక్రయించనున్నారు.

ఈ ఫ్లాట్లను సొంతం చేసుకోవాలంటే లక్షరూపాయలు డిపాజిట్ ను చెల్లించాల్సి ఉంటుంది. ఆన్ లైన్ లోనూ, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునే వీలుంది. గచ్చిబౌలి ఫ్లాట్లను వచ్చే నెల 6వ తేదీ, వరంగల్ ఫ్లాట్లను జనవరి 8న, ఖమ్మంలోని ఫ్లాట్లను జనవరి 10న లాటరీ తీస్తారు. లాటరీ లో ఎంపికయిన వారికి మాత్రమే ఫ్లాట్లను కేటాయించనున్నారు. మరిన్ని వివరాలకు ప్రటిటిజాః//టిజప్త్రి.ఇఇణ.ణనీల.తిని వెబ్ సైట్ లో చూడవచ్చు.

# జనవరి చివరి తర్వాత...

హైదరాబాద్, డిసెంబర్ 22, తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి ముగిసింది. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో గెలవగా.. బీఆర్ఎస్ కూడా గట్టి పోటీ ఇచ్చింది. మొత్తం మూడు విడతలుగా ఎన్నికలు జరగ్గా.. 1205 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 11,497 స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. 1,25,23,137 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 85.360 శాతం పోలింగ్ నమోదైంది. కాంగ్రెస్ మద్దతుదారులు 7,010, బీఆర్ఎస్ మద్దతుదారులు 3502 మంది గెలిచారు. ఇక బీజేపీ 688 స్థానాలను దక్కించుకుంది.సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు అందరూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ఓటర్ల సమగ్ర సవరణ జాబితా సిద్ధం చేయాల్సి ఉండటం వల్ల ఈ ఎన్నికల నిర్వహణ ఆలస్యమవుతోంది. వచ్చే ఏడాది జనవరి తొలి వారంలో కేంద్ర ఎన్నికల సంఘం సమగ్ర సవరణ జాబితా విడుదల చేసే అవకాశముంది. ఈ జాబితా ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. సర్పంచ్ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ న్యాయపరమైన చిక్కుల వల్ల ఆగిపోయాయి. ఓటర్ల సవరణ జాబితా వచ్చిన తర్వాత ఈ ఎన్నికలను నిర్వహించనున్నారు. ఓటర్ల సవరణ జాబితా అందిన తర్వాత వార్డుల వారీగా ఓటర్ల విభజన చేయాల్సి ఉంటుంది. దీంతో జనవరి చివరి నాటికి ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదని తెలుస్తోంది. ఇక ఫిబ్రవరిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని తెలుస్తోంది. అలాగే మున్సిపల్ ఎన్నికలను కూడా నిర్వహించాల్సి ఉంది. అయితే మున్సిపల్ వార్డుల విభజనకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం ఇంకా ఈసీకి అందించలేదు. ఈ ప్రక్రియ పూర్తైన తర్వాత మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముంది. దీంతో ఫిబ్రవరిలో మిగిలిన స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశముందని సమాచారం. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన జోష్‌లో కాంగ్రెస్ ఉండగా.. రాబోయే ఎన్నికల్లో కూడా గట్టి పోటీ ఇవ్వాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

# పంజా విసురుతున్న చలి

## డేంజర్ లో హైదరాబాద్ ఎయిర్

హైదరాబాద్, డిసెంబర్ 22,తెలంగాణలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ప్రజలు గజగజా వణికిపోతున్నారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రంలోనే అత్యల్పంగా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో ఐదు డిగ్రీల సెల్సియస్ నమోదైంది. దాదాపు 15 జిల్లాల్లో 10డిగ్రీల సెల్సియస్ లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వికారాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, అదిలాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని అనేక మండలాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. అయితే, తెలంగాణలోని మమంగళ, బుధవారాల్లో చలితీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.తెలంగాణపై చలి పులి పంజా విసురుతోంది. రికార్డు స్థాయి అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో బయటకు రావాలంటే ప్రజలు వణికిపోతున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు చలి ఎక్కువగా ఉన్న సమయాల్లో బయటకు రావొద్దని, ఒకవేళ వచ్చినా చలి తీవ్రతను తట్టుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇదిలాఉంటే.. హైదరాబాద్ నగరంలో ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం చేరింది.దేశ రాజధాని ఢిల్లీ సహా ఇతర నగరాలకు ముప్పుగా మారిన వాయు కాలుష్యం తాజాగా.. హైదరాబాద్ నగరాన్ని చుట్టుముట్టింది. భాగ్యనగర వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 255కు చేరుకుని ప్రమాదకర స్థాయికి చేరింది. ముఖ్యంగా బాలానగర్, సనత్ నగర్, జీడిమెట్ల, మల్లాపూర్ వంటి పారిశ్రామిక, రద్దీ ప్రాంతాల్లో కాలుష్యం తీవ్రంగా ఉంది. శీతాకాలపు పొగమంచుకు తోడు వాహనాల ఉద్గారాలు, చెత్త దహనం వల్ల గాలిలో సూక్ష్మ ధూళి కణాలు భారీగా పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో సైనసైటిస్, డస్ట్ అలర్జీ, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, ముఖ్యంగా ఉదయం వేళల్లో వ్యాయామాలకు దూరంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు రాత్రిపూట రాష్ట్ర వ్యాప్తంగా 4.5 నుంచి 11.12 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రతతో ఉదయం 8గంటల తరువాతే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వస్తున్నారు.సంగారెడ్డి జిల్లాల్లో పదేళ్ల రికార్డు స్థాయి కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలోని కోహిర్ లో రాష్ట్రంలోనే అత్యల్పంగా 4.5డిగ్రీలు నమోదైంది. గతేడాది ఇదే సమయంలో 17.8డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనార్హం. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ లో 4.8డిగ్రీలు నమోదైంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోనూ పదేళ్లలోనే అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఖమ్మం, వనపర్తి, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట మినహా మిగిలిన జిల్లాల్లో 10డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాల్లోనూ 11.2 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్న పిల్లలు, వృద్ధులు రాత్రి, ఉదయం వేళల్లో బయటకు రావొద్దని వైద్య నిపుణులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చినా చలి తీవ్రతను తట్టుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.హైదరాబాద్ నగరంలో కూడా ఈ ఏడాదిలోనే అత్యంత చలితీవ్రత నమోదైంది. నగరంలో సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత 10 డిగ్రీలుగా ఉన్నప్పటికీ.. జీహెచ్ఎంసీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ఇది ఇంకా తక్కువగా ఉంది. శేరిలింగంపల్లిలో 7.8డిగ్రీలు, మల్కాజిగిరి ప్రాంతంలో 8.3 డిగ్రీలు, రాజేంద్ర నగర్ ప్రాంతంలో 9.1 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# టీబీజేపీకి ఏమైంది...

హైదరాబాద్, డిసెంబర్ 22, భారతీయ జనతాపార్టీ.. దశాబ్ద కాలంగా దేశంలో ఒక వెలుగు వెలుగుతోంది. మెజారిటీ రాష్ట్రాల్లో సొంతంగా, కొన్ని రాష్ట్రాల్లో మిత్రులతో కలిసి అధికారంలో ఉంది. కానీ తెలంగాణలో బీజేపీ బలపడడం లేదు. ప్రజలు ఆ పార్టీని ఆదరిస్తున్నా.. గెలిపించాలని చూస్తున్నా. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో పార్టీ విఫలవుతోంది. ఇందుకు తాజాగా ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన హెచ్చరికే నిదర్శనం. ఎంఐఎం పార్టీకన్నా బలహీనంగా ఉందని పోల్చడం ద్వారా తెలంగాణలో పార్టీ పరిస్థితిని ఎంపీలకు గుర్తు చేశారు.

బీజేపీకి సినీ నటుల ఆదరణ ఎక్కువ. చాలా మంది టాలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్, మరాఠా, కన్నడ, మళయాలీ నటులు బీజేపీలో ఉన్నాయి. తాజాగా సీనియర్ నటి ఆమని తాజాగా బీజేపీలో చేరనుందని ప్రకటించడంతో పార్టీలో ఉత్సాహం నెలకొంది. అయినా తెలంగాణలో బీజేపీ బలపడడం లేదు. తెలంగాణ ప్రజలు బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ఆశిస్తున్నారు. అయితే, కొందరు నాయకులు కాంగ్రెస్‌తో, మరికొందరు బీఆర్ఎస్‌తో దగ్గరి సంబంధాలు పెంచుకుంటున్నారు, ఇది పార్టీ ఐక్యతకు సవాల్‌గా మారింది.బీజేపీ పంచాయతీ ఎన్నికల్లో నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్‌కు మించి స్థానాలు సాధించింది. ఇక్కడ ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ ఉన్న ప్రాంతంలో భారీగా పంచాయతీలు గెలవడం నాయకుల స్వేచ్ఛాయుత నిర్ణయాలకు ఉదాహరణ. అయినప్పటికీ, అంతర్గత విరోధాలు పెరగడంతో పార్టీకి కష్టాలు తెచ్చాయి. ప్రధాని మోదీ ఇటీవల హెచ్చరించినా, నాయకుల పద్ధతి మారలేదు.లోక్‌సభ ఎన్నికల్లో 8 స్థానాలు ఇచ్చి మద్దతు పొందినా, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో త్వరిత నిర్ణయాలు తీసుకోలేక భారీ నష్టం అయింది. సర్పంచ్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చినా, అధిష్ఠానం నాయకులకు స్వతంత్రత ఇవ్వడంలో విఫలమవుతోంది. ఇలా కొనసాగితే చారిత్రక తప్పు జరుగుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.పార్టీలో అందరూ పనిచేసే నాయకులు ఉన్నప్పటికీ, అంతర్గత కలహాలు, జాప్య నిర్ణయాలు భవిష్యత్‌ను ప్రమాదంలోకి నెట్టుతున్నాయి. ఇప్పటికైనా ఐక్యత పెంచి, నాయకుల స్వేచ్ఛను ప్రోత్సహించాలి. లేకపోతే తెలంగాణలో బీజేపీ అవకాశాలు దూరమవుతాయి.=

# గ్రేటర్ పై రేవంత్ గురి...

హైదరాబాద్, డిసెంబర్ 22, సీఎం రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు గేర్ మారుస్తున్నారు. జూబ్లీహిల్స్ బైఎలక్షన్ వరకు కాస్త స్లోగా..నెమ్మదిగా వెళ్లినట్లు కనిపించిన ముఖ్యమంత్రి..ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఫుల్ స్పీడ్‌లో దూసుకెళ్తున్నారు. వెంటనే పంచాయతీ ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి మూడు విడతల్లో పల్లెపోరును కంప్లీట్ చేశారు. మెజార్టీ సర్పంచ్ స్థానాలను గెలుచుకుని ఇంకా ఫుల్ జోష్‌లోకి వచ్చారు. ఈ క్రమంలో రాజకీయంగా వేగంగా పావులు కదుపుతున్నారు. పొలిటికల్ ఈక్వేషన్స్‌ను తనకు అనుకూలంగా మార్చుకుంటూ..ఒక్కో స్టెప్ ముందుకేస్తున్నారు.పంచాయతీ ఎన్నికల గెలుపుతో..గ్రేటర్ ఎన్నికలపై దృష్టి పెట్టారట సీఎం. తెలంగాణకు ఆర్థికంగానే కాదు.. రాజకీయంగా కూడా..హైదరాబాద్ గుండె లాంటిది. అయితే హైదరాబాద్‌లో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అసెంబ్లీని కూడా గెలువలేకపోయింది కాంగ్రెస్. అధికారంలోకి వచ్చిన తర్వాత..ఎమ్మెల్యేల మరణంతో వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించి..గ్రేటర్‌లో రెండు సీట్లను తమ ఖాతాలో వేసుకోగలిగింది హస్తం పార్టీ. అటు పంచాయతీ పోల్స్, ఇటు రెండు బైఎలక్షన్లలో గెలుపు..ఇదే ఊపుతో గ్రేటర్‌లో పాగా వేసేలా పావులు కదుపుతోంది కాంగ్రెస్ పార్టీ.రేవంత్ రెడ్డి ఇప్పటినుంచే గ్రేటర్ ఎన్నికలపై ఫోకస్ పెట్టారట. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం 150 డివిజన్లున్నాయి. అయితే పెరుగతున్న జనాభా..నగర విస్తరణ.. ఇప్పటికే మెర్జ్ అయిన మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల జనాభాను దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకుంటుంది రేవంత్ సర్కార్. ఔటర్ రింగ్ రోడ్ వరకు..గ్రేటర్‌ను విస్తరించాలని డిసైడ్ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 300 డివిజన్లు కానున్నాయి. ఈ డివిజన్ల ఏర్పాటు కూడా తుది దశకు చేరుకుంది. డివిజన్ల ఏర్పాటు పూర్తవగానే..రిజర్వేషన్ ప్రక్రియను పూర్తిచేసి..ఎన్నికలకు వెళ్లాలనేది రేవంత్ రెడ్డి వ్యూహం అంటున్నారు.ఇంతలోపు గ్రేటర్ అభివృద్ధి ఫోకస్ చేస్తూ?. ఎన్నికలకు వెళ్లాలన్నది రేవంత్ ఆలోచనగా కనిసిస్తోంది. ఇటీవల నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ కావడం..సమ్మిట్ లో వచ్చిన 5 లక్షల కోట్ల పెట్టుబడులను ఎక్స్‌పోజ్ చేసుకోవాలని సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందట. మెట్రో విస్తరణ, ముఖ్యంగా పాతబస్తీకి మెట్రో..ఫ్యూచర్ సిటీ, మూసీ రివర్ డెవలప్ మెంట్ కారిడార్..ఇలాంటి అంశాలపై రేవంత్ రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. దీంతో నగరవాసుల్లో కాంగ్రెస్‌పై పాజిటివిటి పెరిగిందని భావిస్తున్నారట కాంగ్రెస్ లీడర్లు. దీంతో పాటు వచ్చే నెలలో దావోస్ పర్యటనతో సీఎం రేవంత్ పెట్టుబడులు తీసుకొస్తారని అంచనా వేస్తున్నారు.ఇక ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీ పాలక మండలి పదవి కాలం ముగుస్తుండటంతో..జనవరి నెలాఖరులో గ్రేటర్ నగారా మోగించాలని రేవంత్ ప్రణాళిక సిద్ధం చేసినట్లు టాక్. ఇక అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమం ఇవన్నీ ఒక ఎత్తు అయితే..ఎంఐఎం పార్టీతో దోస్తీ మరింత కలసి వస్తుందని భావిస్తోందట అధికార పార్టీ. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాల్లో ముస్లిం ఓట్లు తమకు కన్వర్ట్ కావడంతో పాటు..ఎంఐఎంతో కలిసి గ్రేటర్ పీఠాన్ని సొంతం చేసుకోవచ్చనేది రేవంత్ ఈక్వేషన్ అంటున్నారు.ఒకవైపు పంచాయతీ ఎన్నికల్లో గెలుపు, జూబ్లీహిల్స్‌లో విక్టరీ, గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌తో?.. ఇదే సరైన సమయంగా భావిస్తున్న రేవంత్ రెడ్డి?. గ్రేటర్‌తో పాటు..మరికొన్ని కార్పొరేషన్, మున్సిపాలిటలను కైవసం చేసుకోవాలని ఎత్తులు వేస్తున్నారట. ఆ తర్వాత..ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లాలన్నది ముఖ్యమంత్రి ఆలోచనగా చెబుతున్నారు. రేవంత్ గ్రేటర్ వ్యూహం ఎంత వరకు వర్కౌట్ అవతుందో చూడాలి

# పల్నాడులో మళ్లీ రక్తపాతం..

## వేట కొడవళ్లతో నరికి ఇద్దరు అన్నదమ్ముల హత్య

### మృతులు టీడీపీ సానుభూతిపరులు హనుమంతరావు, శ్రీరామమూర్తి

పల్నాడు జిల్లాలో మరోసారి నెత్తురు పారింది. దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో ఇద్దరు అన్నదమ్ములు దారుణ హత్యకు గురవడం తీవ్ర కలకలం రేపింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దుండగులు వేట కొడవళ్లతో వారిని కిరాతకంగా నరికి చంపారు. మృతులను టీడీపీ కార్యకర్తలైన కొత్త హనుమంతరావు, కొత్త శ్రీరామమూర్తిగా పోలీసులు గుర్తించారు. ఈ జంట హత్యలతో గ్రామంలో భయాందోళన నెలకొంది.అడిగొప్పల గ్రామానికి చెందిన హనుమంతరావు, శ్రీరామమూర్తి సోదరులు. గత రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వీరిపై ప్రణాళిక ప్రకారం దాడికి పాల్పడ్డారు. గ్రామ శివారులోని ఓ బండరాయి వద్ద హనుమంతరావు మృతదేహం లభించగా, నీలంపేట అమ్మవారి గుడి దగ్గర ఉన్న వాటర్ ప్లాంట్ సమీపంలో శ్రీరామమూర్తిని హతమార్చారు. ఇద్దరినీ అత్యంత పాశవికంగా వేట కొడవళ్లతో నరకడంతో వారు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పరిశీలించి, వివరాలు సేకరించారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనతో అప్రమత్తమైన ఉన్నతాధికారులు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలోకి దించారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు. కొన్ని రోజుల క్రితం సమీపంలోని గుండ్లపాడు గ్రామంలో ఇలాగే జంట హత్యలు జరిగాయి. దాని నుంచి తేరుకోకముందే ఇప్పుడు జరిగిన ఈ ఘటనతో పల్నాడు వాసులు భయాందోళనకు గురవుతున్నారు.

# భారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన ఒకే ఒక్క తెలుగువాడు భారతరత్న మన పివి

## -నేడు ఆయన వర్ధంతి



భారత ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన ఒకే ఒక్క తెలుగువాడు మన పీవీ. పీవీ గా ప్రసిద్ధుడైన ఆయన బహుభాషావేత్త, రచయిత. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకున్న వ్యక్తి. 1957లో మంథని నుండి శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పివి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం అతని ఘనకార్యం. తెలంగాణ లోని వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్మాబాయి, సీతారామరావు దంపతులకు పీవీ జన్మించాడు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలుపెట్టాడు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయనను దత్తత తీసుకోవడంతో అప్పటినుండి పాములపర్తి వేంకట నరసింహారావు అయ్యాడు. 1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ వందేమాతరం గేయాన్ని పాడాడు. దీంతో తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి అతనును బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగ్ పూర్ విశ్వవిద్యాలయంలో చేరి నాగ్ పూర్ లో ఆ మిత్రుడి ఇంట్లోనే ఉంటూ 1940 నుండి 1944 వరకు ఎల్లెల్బీ చదివాడు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు ల అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమంలోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నాడు. బూర్గుల శిష్యుడిగా కాంగ్రెసు పార్టీలో చేరి అప్పటి యువ కాంగ్రెసు నాయకులు మర్రి చెన్నారెడ్డి, శంకరరావు చవాన్, వీరేంద్ర పాటిల్ లతో కలిసి పనిచేసాడు. 1951లో అఖిల భారత కాంగ్రెసు కమిటీలో సభ్యుడిగా స్థానం పొందాడు. 1957 లో మంథని నియోజక వర్గం నుండి శాసనసభకు ఎన్నికవడం ద్వారా పీవీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రస్థాయి పదవీ రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. ఇదే నియోజకవర్గం నుండి వరుసగా నాలుగు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1962 లో మొదటిసారి మంత్రి అయ్యాడు. 1962 నుండి 1964 వరకు న్యాయ, సమాచార శాఖ మంత్రి గాను, 1964 నుండి 67 వరకు న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, 1967 లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, 1968-71 కాలంలో న్యాయ, సమాచార శాఖ మంత్రి పదవులు నిర్వహించాడు. 1969 నాటి ప్రత్యేక తెలంగాణా ఉద్యమం అప్పుడే చల్లారింది. ముఖ్యమంత్రిని మార్చడమనేది కాంగ్రెసు పార్టీ ముందున్న తక్షణ సమస్య. తెలంగాణా ప్రజల, ఉద్యమనేతల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణా ప్రాంత నేతను ముఖ్యమంత్రిగా ఎంపిక చెయ్యడమనేది అనివార్యమయింది. తెలంగాణా ప్రాంతం నుండి ముఖ్యమంత్రి పదవి ఆశించే వారు తక్కువేమీ లేరు. వివాదాల జోలికి పోని ఆయన వ్యక్తిత్వం, పార్టీలోని ఏ గ్రూపుకూ చెందని ఆయన రాజకీయ నేపథ్యం ఆయనకు 1971 సెప్టెంబర్ 30 న ముఖ్యమంత్రి పదవిని సాధించిపెట్టాయి. ప్రధానమంత్రిగా పీవీ కి ప్రధానమంత్రి పదవి అనుకోకుండా వరించింది. 1991 సార్వత్రిక ఎన్నికలలో పోటీ చెయ్యకుండా, దాదాపుగా రాజకీయ సన్యాసం తీసుకున్నాడు. ఆ సమయంలో రాజీవ్ గాంధీ హత్య కారణంగా కాంగ్రెసు పార్టీకి నాయకుడు లేకుండా పోయాడు. ఆ సమయంలో తనకంటూ ప్రత్యేక గ్రూపు లేని పీవీ అందరికీ ఆమోదయోగ్యుడుగా కనపడ్డాడు. దాదాపుగా వానప్రస్థం నుండి తిరిగివచ్చి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. ఆంధ్ర ప్రదేశ్ లోని నంద్యాల లోక్‌సభ నియోజకవర్గం నుండి గంగుల ప్రతాపరెడ్డిచే రాజీనామా చేయించి, అక్కడి ఉప ఎన్నికలో గెలిచి, పీవీ లోక్‌సభలో అడుగుపెట్టాడు. సాటి తెలుగువాడు ప్రధాని ఆవుతున్నాడని నంద్యాల పార్లమెంట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికలలో ఎన్.టి.రామారావు ఆయనపై తెలుగు దేశం అభ్యర్థిని పోటీలో పెట్టలేదు. అయితే ప్రభుత్వానికి, కాంగ్రెసు పార్టీకి అది చాలా క్లిష్టసమయం. ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ లేని పరిస్థితి. సహజ సిద్ధంగా ఉన్న తెలివితేటలు, కేంద్రంలో వివిధ మంత్రిత్వ శాఖల్లో ఆయనకు ఉన్న అపార అనుభవం ఆయనకు ఈ క్లిష్టసమయంలో తోడ్పడ్డాయి. ఐదు సంవత్సరాల పరిపాలనా కాలాన్ని పూర్తి చేసుకున్న ప్రధానమంత్రుల్లో నెహ్రూ, గాంధీ కుటుంబంబాల బయటి మొదటి వ్యక్తి, పీవీయే. మైనారిటీ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తూ కూడా, ఇది సాధించడం ఆయన రాజనీతికి, చాకచక్యానికి నిదర్శనం. అందుకే ఆయన్ని అపర చాణక్యుడు అని అన్నారు. తన ఆత్మకథ రెండో భాగం వ్రాసే ఉద్దేశం ఆయనకు ఉండేది. ఆ కార్యం నెరవేరకుండానే, 2004, డిసెంబర్ 23 న పి.వి.నరసింహారావు కన్నుమూసాడు. ఆయనకు ముగ్గురు కొడుకులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. దేశానికి పివీ చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించింది.

# నేడు భారతదేశ ఐదవ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి

## -చరణ్ సింగ్ జన్మదినమే జాతీయ రైతు దినోత్సవం




భారతదేశానికి చౌదరి చరణ్ సింగ్ 5వ ప్రధానమంత్రిగా 1979 జులై 28 నుండి 1980 జనవరి 14 వరకు తన సేవలనందించాడు. చరిత్రకారులు, ప్రజలు తరచూ అతనిని 'భారతదేశపు రైతుల విజేత' గా గుర్తించారు. ప్రధానమంత్రి కంటే ముందు ఈయన ఉప ప్రధానమంత్రిగా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి గా కూడా పనిచేశాడు. చరణ్ సింగ్ ప్రధానిగా ఉన్న కాలములో లోక్‌సభ ఎన్నడూ సమావేశం కాలేదు. లోక్ సభ సమావేశం ప్రారంభమవుతుందనగా ముందు రోజు ఈయన ప్రభుత్వానికి మద్దతునిచ్చిన కాంగ్రెసు పార్టీ మద్దతు ఉపసంహరించుకోవడంతో భారతీయ లోక్‌దళ్ ప్రభుత్వం కూలిపోయింది. చరణ్ సింగ్ పదవికి రాజీనామా చేశాడు. 6 నెలల అనంతరం లోక్‌సభకు మళ్ళీ ఎన్నికలు జరిగాయి. చరణ్ సింగ్ 1987 లో తన మరణం వరకు లోక్‌దళ్ పార్టీకి నాయకత్వం వహిస్తూ ప్రతిపక్షంలో ఉన్నాడు. చరణ్ సింగ్ 1902లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రము, మీరట్ జిల్లాలోని నూర్‌పూర్ గ్రామంలోని జాట్ కులంలో జన్మించాడు. అతను మహాత్మా గాంధీ అద్వర్యంలో జరిగిన భారత స్వాతంత్ర్యోద్యమంలో చేరాడు. అతను గజియాబాద్ జిల్లాలోని ఆర్యసమాజ్, అదే విధంగా మీరట్ జిల్లాలోని భారత జాతీయ కాంగ్రెస్ లలో 1931 నుండి క్రియాశీలకంగా ఉన్నాడు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో రెండు సార్లు జైలు పాలయ్యాడు. భారత స్వాతంత్ర్యానికి ముందు అతను 1937 లో యునైటెడ్ ప్రొవిన్సెస్ శాసనసభలో సభ్యునిగా ఉన్నాడు. అతను గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు హాని కలిగించే చట్టాలపై ఎక్కువ ఆసక్తిని కనబర్చేవాడు. భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా తన సైద్ధాంతిక, ఆచరణాత్మక విధానాన్ని నిర్మించాడు. 1962 - 1967 మధ్య కాలంలో అతను "రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలలోని ముగ్గురు ప్రధాన నాయకుల"లో ఒకనిగా ఉన్నాడు. 1950లలో ఉత్తరప్రదేశ్ లోని అప్పటి ముఖ్యమంత్రి పండిట్ గోవింద్ వల్లబ్ పంత్ పర్యవేక్షణలో భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని అత్యంత విప్లవాత్మక భూ సంస్కరణల చట్టాలను రూపొందించడంలోను, వాటిని ఆమోదించడంలోనూ చరణ్ సింగ్ మంచి గుర్తింపు పొందాడు. మొదట పార్లమెంటరీ సెక్రటరీ గాను, తరువాత భూసంస్కరణలకు బాధ్యత వహించే రెవెన్యూ మంత్రిగాను అతను ఈ కార్యాలను సాధించాడు. 1959లో భారతదేశంలో తిరుగులేని నాయకుడు, భారత ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ సామ్యవాద, సముదాయవాద భూ విధానాలను నాగపూర్లో జరిగిన కాంగ్రెస్ సెషన్లో బహిరంగంగా వ్యతిరేకించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించాడు. వర్గాలుగా విడిపోయి ఉన్న ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ లో తన స్పష్టమైన విధానాలు, విలువలను స్పష్టం చేయగల సామర్థ్యాల కారణంగా అతను ప్రత్యేక గుర్తింపు పొందాడు. ఈ కాలం తరువాత, చరణ్ సింగ్ 1967 ఏప్రిల్ 1 న కాంగ్రెస్ నుండి వైదొలగి, ప్రతిపక్ష పార్టీలోనికి చేరాడు. అపుడు ఉత్తర ప్రదేశ్ లో మొదటి కాంగ్రెసేతతర ముఖ్యమంత్రి అయ్యాడు. 1967-1971 మధ్యకాలంలో భారతదేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు బలమైన శక్తిగా ఉండే కాలం. జనతా కూటమిలో ప్రధాన భాగమైన భారతీయ లోక్‌దళ్ పార్టీ నాయకునిగా, అతను 1977 లో జయప్రకాష్ నారాయణ్ ప్రధానమంత్రిగా మొరార్జీ దేశాయ్ను ఎంపిక చేసాడు. ప్రధానమంత్రి పదవి తన కోసం కాదనీ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఆసక్తితో తన విప్లవాత్మక ఆర్థిక కార్యక్రమాలను అమలు చేయటానికి వీలు కల్పించటానికి ఉపయోగపడుతుందనీ ఆశించి ప్రధాని రేసులో నిలబడ్డాడు. కానీ తన ఆశయం నెరవేరనందున నిరాశ చెందాడు. 1977 లోక్‌సభ ఎన్నికల్లో, జనతా పార్టీతో కలసి ఎన్నికలలో పాల్గొనడానికి కొద్ది నెలల ముందు వరకు, అతను 1974 నుండి ఒంటరిగానే పోరాడుతూ ఉన్నాడు. రాజ్ నారాయణ చేసిన కృషి కారణంగా ఆయన 1979 లో ప్రధాని అయ్యాడు. రాజ్ నారాయణ్ జనతా పార్టీ (సెక్యులర్) ఛైర్మన్‌గా, చరణ్ సింగ్ ను ప్రధానమంత్రిగా నియమించాడు. ఉత్తరప్రదేశ్ లో 1967 లో ఆయన ముఖ్యమంత్రిగా ఉండడానికి కూడా అతను సహాయం చేసాడు. అయితే, "ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ" ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నప్పుడు కేవలం 24 వారాల తరువాత ఆయన పదవికి రాజీనామా చేశాడు. చరణ్ సింగ్ 1985 నవంబరు 29 న గుండెపోటుకు గురయ్యాడు. అతనికి యు.ఎస్. లోని ఆసుపత్రిలో వైద్యం చేయించినప్పటికీ నయం కాలేదు. 1987 మే 28న వైద్యులు అతనికి శ్వాస ఆడటం లేదని న్యూఢిల్లీ లోని అతని నివాసానికి కబురు అందించారు. తరువాత రోజు ఉదయం 2.35 కు అతను మరణించినట్లు ప్రకటించారు. రైతు బంధుగా పేరుతెచ్చుకున్న చరణ్ సింగ్ సమాధిని కిసాన్ ఘాట్ అని పిలుస్తారు. అతని జన్మదినం డిసెంబరు 23 న కిసాన్ దివస్ (జాతీయ రైతు దినోత్సవం) గా భారతదేశంలో జరుపుతారు. అతని మూడవ వర్ధంతి (1990, మే 29) సందర్భంగా భారత ప్రభుత్వం అతని చిత్రంతో తపాలా బిళ్లను విడుదలచేసింది.

# శ్రీ వారిని సేవలో ఇస్రో చైర్మన్ వీ నారాయణన్

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. 24వ తేదీ ఒఎం3 రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని గగనతలంలోకి పంపనున్నారు. రాకెట్ల ప్రయోగం విజయవంతం కావాలని ఒఎం3, అమెరికాకు చెందిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహ నమూనాను శ్రీవారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో రాకెట్ నమూనాలకు, ఇస్రో చైర్మన్ నారాయణన్ కు వేదపండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు ఇస్రో చైర్మన్ ను పట్టువస్త్రంతో సత్కరించి, ఇస్రో శాస్త్రవేత్తలకు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ మీడియాతో మాట్లాడుతూ?డిసెంబర్ 24 ఉదయం భారత 'బాహుబలి' రాకెట్ ఒఎం3 నింగిలోకి దూసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఒఎం3-ఓ6 వాహకనౌక ద్వారా రెండు భారీ ఉపగ్రహాలను ప్రయోగించనున్నామని, ఇది భారత గడ్డపై నుంచి ప్రయోగించబడుతున్న అతి బరువైన ఉపగ్రహంగా రికార్డు సృష్టించనుందని పేర్కొన్నారు. అమెరికాకు చెందిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టడం ద్వారా 4ఉ, 5ఉ సేవలు మరింత బలోపేతమవుతాయని, మొబైల్లకు నేరుగా కమ్యూనికేషన్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని వివరించారు. ఒఎం3 రాకెట్కు ఇది మూడవ ఎక్స్లూసివ్ వాణిజ్య మిషన్ కాగా, మొత్తం ఒఎం3 సిరీస్లో ఇది 9వ ప్రయోగమని తెలిపారు. అలాగే 2027 లక్ష్యంగా సాగుతున్న గగన్యాన్ కార్యక్రమం అడ్వాన్స్ దశలో ఉందని, గగన్యాన్కు ముందు మూడు మానవరహిత ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇస్రో చైర్మన్ వెల్లడించారు.

# జిల్లా వ్యాప్తంగా నాకాబందీ నిర్వహించిన పోలీసులు

గుంటూరు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి విస్తృతంగా "నాకాబందీ" నిర్వహించారు. దీనిలో బాగంగా 603 కేసులు నమోదు చేసి, రూ.4,27,832/- జరిమానా విధించారు. అదే విధంగా 31 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు.

ఈ నాకాబందీ కార్యక్రమంలో భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు, అక్రమ ఆయుధాల తరలింపు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు మరియు అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు. అదేవిధంగా వాహనదారులు ప్రయాణిస్తున్న మార్గం, ప్రయాణ ఉద్దేశ్యం, గమ్యస్థానం గురించి ఆరా తీసి అవసరమైన చోట్ల హెచ్చరికలు జారీ చేయడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. గుంటూరు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ప్రక్రియను రాబోయే రోజుల్లో కూడా నిర్వహించి, ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని గుంటూరు జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

ఈ నాకాబంధి కార్యక్రమంలో డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు 603 కేసులు నమోదు చేసి, రూ.4,27,832/- జరిమానా విధించారు. అదే విధంగా 31 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. పెదనందిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 131 క్వార్టర్ బాటిళ్ల మద్యం సీసాలను సీజ్ చేసి, వాటిని తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.

# అక్రమంగా కూల్చివేసిన కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి..

## అభివృద్ధి పేరుతో రౌడీయిజం...
## రామగుండంలో చేతకాని పాలనపై మండిపాటు..
## కూల్చివేతల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులు కావాలి...
## బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్...



గోదావరిఖని :రామగుండం పట్టణంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న అక్రమ కూల్చివేతలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయని, ఈ దౌర్జన్య పాలనకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని రామగుండం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. అక్రమంగా కూల్చివేతలకు పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధితులను బెదిరింపులకు గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. రామగుండంలో కూల్చివేతల సందర్భంగా బాధితులను భయపెట్టి, ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సంధ్యారాణి పేర్కొన్నారు. అసలు ఎవరి ఆదేశాలతో బాధితులకు ఫోన్‌లో మాట్లాడించారో, ఆ ఫోన్‌లో మాట్లాడిన అజ్ఞాత వ్యక్తి ఎవరో, కూల్చివేయమని చెప్పిన నాయకుడికి ఎవరు అధికారం ఇచ్చారో కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే బహిరంగంగా వెల్లడించాలని ఆమె సవాల్ విసిరారు. అధికార దుర్వినియోగంతో ప్రజల ఆస్తులను నాశనం చేస్తూ, ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నాలు సాగుతున్నాయని ఆమె ఆరోపించారు. రామగుండంలో చేతకాని పాలన కొనసాగుతోందని, కూల్చివేతల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీయిజానికి పాల్పడుతున్నారని సంధ్యారాణి మండిపడ్డారు. నిబంధనలు, చట్టాలు పక్కనపెట్టి రాజకీయ అహంకారంతో కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. బాధితులకు ముందస్తు నోటీసులు, ప్రత్యామ్నాయాలు లేకుండా కూల్చివేతలు చేయడం అమానుషమని అన్నారు. అక్రమంగా కూల్చివేతలకు గురైన సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాలని సంధ్యారాణి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ పార్టీ తరపున పూర్తిస్థాయి అండగా నిలుస్తామని, న్యాయం జరగకపోతే ఆందోళన కార్యక్రమాలకు కూడా సిద్ధమవుతామని ఆమె హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం బిజెపి పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రామగుండంలో జరుగుతున్న కూల్చివేతల పరిణామాలను ప్రజలు గమనించాలని, దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా చైతన్యవంతం కావాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. అక్రమ విధానాలను అడ్డుకుని చట్టబద్ధ పాలనను నిలబెట్టేందుకు ప్రజలు ఒక్కటై నిలవాలని ఆమె కోరారు. ప్రజల ఆస్తులు, జీవనాధారాలను కాపాడే వరకూ బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి?






చాగలమర్రి మండలం లోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. డిసెంబర్ 22 వ తేదీ 1827 వ సంవత్సరంలో రామానుజన్ గారు జన్మించారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ కనబరిచి ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి సంబంధించిన సమస్యలను సాధించారు. గణిత ఉపాధ్యాయులు ఫారుక్ గారు మాట్లాడుతూ, 20 వ శతాబ్దపు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గణిత మేధావుల్లో ఒక్కరిగా పేరు సంపాదించిన భారతీయుడు మన శ్రీనివాస రామానుజన్. ఈయన "సినాప్సిస్ ఆఫ్ ప్యూర్ మాథమాటిక్స్" అనే పుస్తకం రామానుజన్ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసింది. మన దేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన రామానుజన్ అనారోగ్య కారణాలతో తన 33 వ యేట మరణించాడు. గణిత శాస్త్రంలో రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది అని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు గణిత శాస్త్రవేత్తల చిత్ర పటాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ గొప్పదనం గురించి వివరించారు.

# మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

## సిపిఐ,సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత.



తుగ్గలి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్, సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు లు తుగ్గలి ఎంపీడీవోకు సోమవారం రోజున వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాశి,జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జీ రాం జీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని,2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం,ఆర్థిక స్వాతంత్రం తోపాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించిందని వారు తెలియజేశారు.వలసలు నివారించడంలో చట్టం పేదలకు ఎంతో దోహదపడిందని,లక్షలాది ఎకరాల పేదల భూమి అభివృద్ధి జరిగిందని, కరోనా సమయములో దేశమంతా చిన్న భిన్నమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాది మందికి ఉపాధి చూపించి అన్నం పెట్టిందని వారు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ నందు వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంలోని కీలకమైనటువంటి అంశాలు గ్యారెంటీ మరియు 90:10ను రద్దుచేసి రాష్ట్రాలకు భారం పడేలా 40% నిధులు ఖర్చు పెట్టాలని మరియు 73,74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జీ రాం జీ చట్టం చేయడం కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని వారు తెలియజేశారు.కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండువందల రోజులు పని దినాలను కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని,నూతనంగా తెచ్చిన జి రాం జీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి నిరుపేద ప్రజల ఆవేదనను గుర్తించాలని వారు తుగ్గలి విశ్వ మోహన్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బెన్నీ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మ్యాకల స్వర్ణలత, సురేందర్ రెడ్డి




కోహెడ సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన మ్యాకల స్వర్ణలత, సురేందర్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ మరియు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ మ్యాకల స్వర్ణలత, సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వార్డు సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారదర్శక పాలన అమలు చేస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పాలక వ్యవస్థను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్, గ్రామ కార్యదర్శి గౌతమ్, కారోబార్ మెట్టు వెంకటరెడ్డి, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు పాల్గొని నూతన పాలక మండలికి అభినందనలు తెలిపారు.

## అప్పన్న ఆలయంలో మహిళా క్రికెట్ టీం

విశాఖపట్నంలో ఉన్న భారత మహిళా క్రికెట్ జట్టు సభ్యులు సింహాచల క్షేత్రాన్ని సందర్శించి, శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు క్రీడాకారిణులకు ఘనస్వాగతం పలికారు. భక్తుల నమ్మకమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, అంతరాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వారికి వేద ఆశీర్వచనాలు అందించి, ప్రసాదాలను అందజేశారు. విశాఖలో ఉన్న క్రికెట్ టీమ్ స్వామివారిని దర్శించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## తండ్రి సర్పంచిగా గెలుపు.. కొడుకు బిక్షాటన

మెదక్ స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామాల్లో రసవంతరంగా కొనసాగాయి. తండ్రి గెలుపుతో ఓ కొడుకు బిక్షాటన చేశాడు. రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో తండ్రి కొడుకులు బరిలో నిలవగా కొడుకు ఓడిపోతే బిక్షాటన చేస్తానని హామీ ఇచ్చారు. తండ్రి మానెగళ్ళ రామకృష్ణయ్య సర్పంచుగా గెలుపొందడంతో కుమారుడు మానేగళ్ళ భాస్కర్ గ్రామానికి ఇచ్చిన హామీ ప్రకారం ధర్మ భిక్షాటన చేశాడు.
ఈ గెలుపులో మరో విశేషం ఏమిటంటే కొడుకు మానెగళ్ళ వెంకట్ పై తండ్రి రామకృష్ణయ్య గెలుపొందడం విశేషం

## శ్రీవారి సేవలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

తిరుమల శ్రీవారిని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆయన అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ? కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక సంక్షేమ ఫలాలు ప్రజలు అందుతున్నాయని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు. బైట్: గొట్టిపాటి రవి కుమార్, ఏపీ విద్యుత్ శాఖ మంత్రి


# కేసీఆర్..... ఖబర్దార్ కెసిఆర్....గతాన్ని మర్చిపోవద్దు

## నాయిబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొలవలి వేణుగోపాల్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుట్రతోనే పాలమూరు, రంగారెడ్డి జిల్లాల ప్రాజెక్టు అభివృద్ధి (డిపిఆర్ )వెనకకు వెళ్లిందని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్



పార్టీ అధ్యక్షులు కే,చంద్రశేఖర రావు(కెసిఆర్)మాట్లాడడము హాస్యాస్పదంగా ఉందని నాయిబ్రాహ్మణ సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొలవలి వేణుగోపాల్ పేర్కొన్నారు సోమవారం ఉదయం బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు నువ్వు అధికారంలో ఉన్న పది సంవత్సరాలు పాలమూరు రంగారెడ్డి జిల్లాల అభివృద్ధి నీకు గుర్తుకు రాలేదా కేసీఆర్ అని ఆయన విమర్శించారు కెసిఆర్ నీ రాజకీయ జీవితం ప్రారంభమైంది తెలుగుదేశం పార్టీ తోనేనని,చంద్రబాబునాయుడు గారి పెట్టిన రాజకీయభిక్ష అని గతాన్ని మర్చిపోవద్దని ఆయన గుర్తు చేశారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారిందని,నారా చంద్రబాబునాయుడు గారి చొవాలనే ప్రపంచ దేశాల్లో ప్రముఖ నగరంగా హైదరాబాద్ కు చోటు లభించిందని ఆయన తెలియజేశారు గత పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న నువ్వు పాలమూరు రంగారెడ్డి జిల్లాల అభివృద్ధికి ఏమాత్రం పాటుపడింది తెలియజేయాలని ఆయన సవాల్ విసిరారు గత పది సంవత్సరాలుగా నువ్వు ఎలాంటి అభివృద్ధి చేయలేదు కాబట్టి తెలంగాణ ప్రజలు "కర్రుకాల్చి"వాత పెట్టారని ఆయన ఎద్దేవ చేశారు సమావేశంలో తెదేపా బీసీ నాయకులు గోవిందయపల్లి కృష్ణయ్య,గంటా వెంకటయ్య యాదవ్,నాయిబ్రాహ్మణ సంఘ నాయకులు వడ్డమాను శేఖర్ లు పాల్గొన్నారు



## నారాయణపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన హరి పుష్పలత, అశోక్



కోహెడ సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నారాయణపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన హరి పుష్పలత, అశోక్ మరియు ఉప సర్పంచ్ మరియు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ హరి పుష్పలత, అశోక్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వార్డు సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారదర్శక పాలన అమలు చేస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పాలక వ్యవస్థను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది. ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు పాల్గొని నూతన పాలక మండలికి అభినందనలు తెలిపారు.

## కోహెడ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన బందెల సుజాత, బాలకిషన్



కోహెడ సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బందెల సుజాత, బాలకిషన్ మరియు ఉప సర్పంచ్ కందాల వెంకటేష్, మరియు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలక మండలికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్ మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వార్డు సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారదర్శక పాలన అమలు చేస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పాలక వ్యవస్థను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి మాధురి, కారోబార్ తలారి అనిల్, గ్రామపంచాయతీ సిబ్బంది. ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు పాల్గొని నూతన పాలక మండలికి అభినందనలు తెలిపారు.

## నిషేధిత చైనీస్ మాంజాపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం..!

### బాలానగర్ డివిజన్‌లో స్పెషల్ డ్రైవ్ షురూ..

### అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు – ఏసీపీ నరేష్ రెడ్డి



**కూకట్పల్లి (ప్రజాబలం) డిసెంబర్ 22**:నిషేధిత చైనీస్ మాంజా అక్రమ అమ్మకాలు, పంపిణీని అరికట్టేందుకు సైబరాబాద్ పోలీసులు రంగంలోకి దిగారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ పర్యవేక్షణలో బాలానగర్ డివిజన్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ స్పెషల్ ఆపరేషన్ వివరాలను బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వెల్లడించారు. బాలానగర్ డివిజన్ పరిధిలో చైనీస్ మాంజా అమ్మకం, వినియోగం, నిల్వ లేదా రవాణాలో పాల్గొన్న వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ చైనీస్ మాంజాను విక్రయించినా, గాలిపటాలు ఎగరేసేందుకు ఉపయోగించినా సదరు వ్యక్తులకు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. ప్రతి సంక్రాంతికి ఈ ప్రమాదకరమైన మాంజా కారణంగా ఎంతో మంది మనుషులు చనిపోతున్నారు లేదా తీవ్రంగా గాయపడుతున్నారు. ముఖ్యంగా పక్షులకు, పర్యావరణానికి ఇది తీవ్ర నష్టం కలిగిస్తుంది అన్నారు. పతంగి దుకాణాల యజమానులు పోలీసుల హెచ్చరికలను నిర్లక్ష్యం చేస్తే, వారు కూడా జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పిల్లలకు చైనీస్ మాంజా వాళ్ళ కలిగే నష్టాలను తల్లిదండ్రులు విధిగా వివరించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు దీన్ని ఒక సామాజిక బాధ్యతగా భావించాలని, చైనీస్ మాంజా విక్రయాలు లేదా నిల్వ గురించి ఏ సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారం లేకుండా ఈ ప్రమాదాన్ని పూర్తిగా అరికట్టడం సాధ్యం కాదని,:: ఏసీపీ నరేష్ రెడ్డి ప్రజలను కోరారు.

### జలమండలి ఔట్ సౌర్సింగ్ ఉద్యోగుల అందోళన

హైదరాబాద్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను దినసరి కూలీలుగా మార్చే కుట్రలను తక్షణమే నిలిపివేయాలి డిమాండ్ చేస్తూ ఖైరతాబాద్ జలమండలి కార్యాలయం ముందు కాంట్రాక్టు ఉద్యోగులు బైఠాయించారు. ప్లేకార్డులతో గేటు ముందు బైటాయించి ధర్నాకు దిగారు. భద్రత లేని టెండర్లను తక్షణమే రద్దు చేయాలని, శ్రమ దోపిడిని నిలిపివేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 60 ని అమలు చేయాలని, తాత్కాలిక వ్యవస్థ వద్దు శాశ్వత పరిష్కారం కావాలని డిమాండ్ చేశారు. సుమారు 200 మంది ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయం వద్దకు చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన నిపథ్యంలో స్థానిక ఖైరతాబాద్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. తమను ఔట్ సోర్సింగ్ నుంచి డైలీ వేజ్ లేబర్గా మార్చేందుకు కుట్ర జరుగుతోందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏళ్లుగా పని చేస్తున్న తమను అన్యాయం చేయొద్దని డిమాండ్ చేస్తున్నారు. టెండర్ల పేరుతో ముఖ్యంగా మీటర్ రీడర్స్ ఉద్యోగులను మోసం చేయొద్దని స్పష్టం చేశారు. ఔట్ సోర్సింగ్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ నిరసనకు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు.

## మల్లికార్జునగిరి ప్రమాణ స్వీకారం సర్పంచ్ పట్నంభాగ్య అశోక్




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 22 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మల్లికార్జునగిరి గ్రామంలో ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ భాగ్య అశోక్ గ్రామ ప్రజలకు పెద్దలకు అన్నలకు అక్కలకు తమ్ములకి అందరికీ పేరుపేరునా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నానని సర్పంచ్ భాగ్య అశోక్ తెలిపారు గ్రామ బాధ్యత మాకు గ్రామ ప్రజలు బ్రహ్మానంగా అప్పగించినందుకు గ్రామానికి ఎల్లవేళలా ఉండి గ్రామానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కష్టాల్లో బాధలు అన్ని విషయాల్లో గ్రామ ప్రజలకు తోడుగా ఉంటామని గ్రామ అభివృద్ధిలో మన ప్రియతమ నాయకులు తెలంగాణ శాసనసభాపతి స్పీకర్ గారి ఆశీర్వాదంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నానని సర్పంచ్ పట్నం భాగ్య అశోక్ తెలిపారు

## IOCL చెర్లపల్లి స్మార్ట్ టెర్మినల్‌లో పరిశ్రమల అగ్ని ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్







మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తామేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 23:జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ మార్గనిర్దేశకత్వంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (IOCL) చెర్లపల్లి స్మార్ట్ టెర్మినల్ (హైదరాబాద్ టెర్మినల్) సర్వే నెం. 183, ఫేజ్ III, మహాలక్ష్మి నగర్, చెర్లపల్లి, సికింద్రాబాద్ లో సోమ వారం సాయంత్రం 5 గంటల నుండి పరిశ్రమల లో జరిగే అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది.ఒక ట్యాంక్ నుండి మరొక ట్యాంకు కు ఆయిల్ పంపింగ్ చేసేటప్పుడు ఆయిల్ ఓవర్ ఫ్లో అయినప్పుడు జరిగే ఫైర్ యాక్సిడెంట్ పై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ అంశంపై తీసుకోవాల్సిన అత్యవసర నివారణ చర్యలు, జాగ్రత్తలు పై వివిధ శాఖల సమన్వయంతో ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు చేపట్టవలసిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ మాక్ డ్రిల్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ మాక్ డ్రిల్ లో NDRF, RDF, Medical, Fire, Industrial, Pollution control board, Police, Traffic, Civil Supplies, Animal Husbandry, Revenue, Panchayat raj, R B, GHMC, Logistics శాఖ వారు ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు. సమాచార శాఖ మీడియా పాయింట్ ఏర్పాటు చేసి వాస్తవ వార్తలను, ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగస్వాములైనారు.

## ఆలయ పుష్కరిణిలో ఇద్దరు చిన్నారుల మృతి

శ్రీకాకుళం ఆలయ పుష్కరిణిలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటన శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో చోటుచేసుకుంది.పట్టణంలోని 15వ వార్డు మోణింగివారి వీధిలోని రామలింగేశ్వర పుష్కరిణి వద్దకు అదే వార్డులోని గణేష్ నగర్‌కు చెందిన సురవరపు పవన్ , శంఖం ధనుష్ ఆడుకోవడానికి వెళ్లారు. మెట్లపై ఆడుకుంటూ ధనుష్ ప్రమాదవశాత్తు జారి పుష్కరిణిలో పడిపోయాడు. ధనుష్‌ను కాపాడేందుకు వెళ్లి పవన్ కూడా మునిగిపోయాడు. దూరం నుంచి గమనించిన స్థానికులు అగ్నిమాపక దళానికి సమాచారం అందించారు. సిబ్బంది వచ్చి పుష్కరిణిలో దిగి చిన్నారులను బయటకు తీశారు. 108 సిబ్బంది సిపిఆర్ చేసినా ప్రయత్నం లేకుండా పోయింది. చిన్నారులు అప్పటికే మృతి చెందారు. ధనుష్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నాడు. పవన్ సాయి లక్ష్మీనగర్ ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. మృతదేహాలను కుటుంబసభ్యులు ఇంటికి తీసుకెళ్తుండడంతో పోలీసులు అభ్యంతరం తెలిపారు. ప్రమాద ఘటన కావడంతో పోస్టుమార్టానికి పంపించాలని కోరారు. కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు పోలీసుల మాటను తిరస్కరించి ఇళ్లకు తీసుకెళ్లారు.

## క్యాసిల్ బేకరీ లో క్రిస్మస్ న్యూ ఇయర్ ఆఫర్లు

హైదరాబాద్ క్రిస్మస్ న్యూ ఇయర్ సందర్భంగా కేక్ లకు ఉండే గిరాకీ దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ లోని క్యాసిల్ బేకరీ తమ స్టోర్లలో ప్రత్యేకమైన పండుగ ఆఫర్లను ప్రకటించింది. 10 మంది విజేతలను జనవరి 2న ప్రకటించబడతారు. మొదటి విజేత దుబాయ్ అంతర్జాతీయ ప్రయాణం, రెండో విజేత ఐఫోన్, మూడో విజేత ఎలక్ట్రిక్ స్కూటర్, నాలుగు నుంచి పదవ విజేతల వరకు క్యాసియో జీ-షాక్ వాచ్ ఇవ్వబడతాయని మేనేజర్ క్యాసిల్ బేకరీ ఖాదర్బాషా తెలిపారు. వినియోగదారుల్ని ఆకట్టుకునేందుకు దుకాణదారులు, స్టోర్లలోని క్రిస్మస్ అలంకరణలతో, ఫెస్టివ్ డెకార్ మరియు మొత్తం ఇన్-స్టోర్ అనుభూతి ప్రత్యేక ఆకర్షణగా అలంకరించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా కస్టమర్లను ఆకట్టుకునే విధంగా వారి అభిరుచి మేరకు డిజైన్ చేసి క్రిస్మస్ కేకులు ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా కేకుల మీద కూడా ప్రత్యేకమైన ఆఫర్లను ఇస్తున్నామని తెలిపారు.

# అయ్యప్ప స్వామి పూజకు హాజరైన సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్!!!



**సనత్ నగర్ (ప్రజా బలం ప్రతినిధి నరేష్)** సనత్ నగర్ లోని సాయిబాబా నగర్ లో ఆదివారం అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజకు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. స్వామికి పూజ నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను నిర్వాహకులు సన్మానించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఖలీల్, రాజేష్ ముదిరాజ్, కూతురు నర్సింహ, వనం శ్రీనివాస్, గోపిలాల్ చౌహన్, హరిసింగ్ తదితరులు ఉన్నారు.బేగంపేట లో...బేగంపేట డివిజన్ లోని



భగవంతాపూర్ లో శివ కుమార్ ఆద్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. పూజల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, శేఖర్, ఆరీఫ్, అఖిల్, శ్యామ్ తదితరులు ఉన్నారు

# మున్సిపల్ ఆఫీసర్లా లేక సెక్యూరిటీ ఆఫీసర్లా ?



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 22 డిసెంబర్ 2025**మణికొండ పరిధిలోని నిక్నాంపూర్, అలకాపూర్ టౌన్ షిప్ చుట్టుప్రక్కల నివసించే స్థానిక ప్రజలు తీవ్ర దోమల బెడదపై గడచిన కొద్ది సంవత్సరములుగా పలుమార్లు మునిసిపల్ అధికారులకు, అప్పటి ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేసినను చెవిటోడి ముందు శంఖం ఊదిన చందాన సంబంధిత అధికారులు కానీ నాయకులు కానీ ఉలుకక పలుకక నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం ప్రజలు గమనించి నారని భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, బొడ్డు శ్రీధర్, మొహమ్మద్ ఆరిఫ్, భాను చందర్, మాల్యాద్రి నాయుడు, యాలల కిరణ్ తది తరులు దుయ్యబట్టారు. పర్యావసానముగా ప్రస్తుత తరుణములో ప్రజల సహకారముతో తీవ్ర నిరసన కార్యక్రమాలు చేపట్టిన దరిమిలా ఏనాడు అధికారికంగా ఆ ప్రాంత ప్రజలను దోమల సమస్యపై పలకరించని నాయకులు ఎన్నికలు సమీపిస్తున్నవని పనికట్టుకుని మరీ దోమలకు నిలయమైన పెద్ద చెరువు ప్రాంతానికి రావడం అందుకు సెక్యూరిటీగా జి.హెచ్.ఎం.సి మణికొండ సర్కిల్ మునిసిపల్ అధికారులు రావడం సిగ్గు చేటని, ఇట్టి చర్య ఎంతవరకు సబబని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి ఐదు సంవత్సరాలకు పూర్వం ఏర్పడిన మణికొండ మున్సిపల్ కౌన్సిల్ లో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని కనీస ఆలోచన తలపెట్టకుండా, అట్టి విషయమై కౌన్సెల్ లో చర్చకు కూడా తీసుకురాని పెద్ద మనుషులు ప్రస్తుతము ప్రజలు ఆగ్రహించు కొంటూ తమ నిరసన కార్యక్రమాలు తలపెట్టిన కారణముగా, ప్రజల నిరసన నుంచి దృష్టి మరల్చేందుకు కంటి తుడుపు చర్యగా, అధికారంలో ఉండగా ఏనాడు మురుగునీటి వ్యవస్థ నిర్వహణ మరియు దోమల బెడద గురించి చర్చించని నాయకులు ప్రజల్ని ఉద్ధరిస్తామనే తీరున నీక్నాంపూర్ పెద్ద చెరువు పరిసర ప్రాంతాలలో పర్యటించడం ప్రజలను మభ్య పెట్టడం తప్ప మరొకటి కానే కాదు. ఇప్పటికే మున్సిపల్ శాఖ పని తీరుపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత వ్యక్త పరిస్తున్నారని కావున ఏ రకమైన అధికారిక దా లేని మాజీ ప్రజా ప్రతినిధులకు కొమ్ము కాయకుండా, వారి అడుగులకు మడుగులు ఒత్తకుండా ప్రభుత్వ అధికారులు సెక్యూరిటీ ఆఫీసర్ల మాదిరి ప్రవర్తించ కుండా ప్రజా అవసరాలను గుర్తించి అధికారులు కళ్ళు తెరిస్తే మంచిదనీ హితవు పలుకుతూ లేనియెడల పరిస్థితి బెడిసికొట్టి, స్థానిక ప్రజలు మూకుమ్మడిగా మణికొండ మున్సిపల్ సర్కిల్ కార్యాలయమును ముట్టడించక ముందే జాగ్రత్త పడమని అధికారులను హెచ్చరిస్తున్నాము.

## గ్రామంలో ప్రధాన నీటి సమస్య తీరుస్తా..
## మగ్దుంపల్లి సర్పంచ్ కొనింటి సరళ దయానంద్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**మునిపల్లి మండలం మగ్దుంపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన కొనింటి సరళ దయానంద్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పైన 81 ఓట్ల తేడాతో విజయ కేతనం ఎగరేసి గ్రామస్థుల మన్ననలు పొందారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు సోమవారం నాడు సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టారు,అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన నీటి సమస్యను ముందుగా తీర్చి రాబోయే ఎండాకాలంలో గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం అని అలాగే గ్రామంలో ప్రతి వార్డు సభ్యులు వారి వార్డు సభ్యులను గ్రామ పంచాయతీ దృష్టికి తేవాలని అన్నారు,తన పై నమ్మకంతో సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామలక్ష్మి, వార్డు సభ్యులు నాగమణి, సునంద,స్వప్న, నస్రీన్ బేగం,వీరేశం, ఫెరోజ్,ఈశ్వరప్ప, మాజీ సర్పంచ్ బోయిని అశోక్, సంగమేష్, వీరన్న పటేల్,జంషీర్ పటేల్, రామ్ ప్రవీణ్, బస్వరాజు పటేల్,దయానంద్,శాంతయ్య, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులారా నాయకుల తొత్తులుగా మారకండి



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 22 డిసెంబర్ 2025**జి.హెచ్.ఎం.సి పరిధిలోని మణికొండ సర్కిల్ ప్రాంత స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులకు కొంతమంది చిన్నా పెద్ద స్థాయి ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు వారి తొత్తులుగా వ్యవహరిస్తూ మరియు సెక్యూరిటీ ఆఫీసర్ల మాదిరిగా వారి వెంట తోక ఆడించు కుంటూ ప్రజా స్వామ్య పద్ధతిని ఖునీ చేస్తున్నారని, అట్టి చర్యలకు పాల్పడుతున్న కొంతమంది ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్న వైఖరి సమ సమాజంలో సిగ్గు చేటని స్థానిక ప్రజలు వారి అభిప్రాయాలను వెల్లడిస్తున్నారనీ సదరు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు గమనించ గలరు. వాస్తవానికి గౌరవ ప్రదముగా ఉండవలసిన చిన్నా పెద్ద స్థాయి ప్రభుత్వ అధికారులు కానీ, సంబంధిత ప్రభుత్వ ఉద్యోగులు కానీ తమ తమ స్థాయిని బట్టి రాజ్యంగ బద్ధంగా, ప్రజా సంక్షేమ పథకాలను అమలు పరచడానికి పూర్తి కృషి చేయాలని ఉన్నను, అందుకు విరుద్ధముగా చేస్తున్న అవకాశ వాదులను ఈ సమాజం అసలు క్షమించదని స్థానిక ప్రజానీకం హెచ్చరిస్తున్నారు. ఎన్నికలు వస్తున్నాయని మురుగు నీటి పారుదల సమస్య విషయం ఇప్పుడే గుర్తించినట్లు ప్రజా క్షేత్రంలోకి వచ్చి తూతూ మంత్రంగా, ఏడ్చే వాడి కళ్ళు తుడిచినట్టు యాక్టింగ్ చేస్తూ కొంత మంది స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు రావడం సరి కాదనీ, వాస్తవానికి అందుకు తగ్గ పరిష్కారానికి మార్గం సుగమం చేయడం లేదనే విషయం ప్రజలకు తేట తెల్లమవు తున్నదని మరియు అన్ని విషయాలను స్థానికులు మూడవ కంటితో గమనిస్తున్నారని తెలియ పరచారు. అసలుకు ప్రజలు తలచుకుంటే మూడవ కంటితో గమనించడం కాకుండా మూడవ కన్ను తెరచి చూస్తే భస్మము కావడం నిక్చయమన్న సంగతి గమనించి ప్రజా సౌకర్యార్థం పనులు చేస్తూ ముందుకు సాగాలని, అధికారంలో ఉన్నప్పుడెమో సమస్యల విషయాలను ప్రత్యేకించి దోమల నియంత్రణ కోసం కౌన్సిల్ లో ఎందుకు చర్చకు పెట్ట లేదో ఇప్పుడైనా సమాధానం చెప్పాలని కూడా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చిన్న పెద్ద స్థాయి ప్రభుత్వ అధికారులు స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధుల అడుగులకు మడుగులు వత్తే ఖర్మ ఎందుకు పట్టిందో, సదరు అధికారుల మానసిక స్థితినీ ప్రజలు అంచనా వేయలేక తమ వ్యధను వెల్లడిస్తున్న సంగతి సదరు అధికారులు గమనించ గలరనీ, ఇక ముందైనా ప్రజాభిప్రాయాలకు గౌరవమిస్తూ తమ వంతు కృషిగా ప్రజా సంక్షేమ పథకాలను అమలు పరచాలని భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకుడు అందె లక్ష్మణ్ రావు అధికారులకు హితవు పలికినాడు.

# పల్లె ప్రగతికి పునాది మీరే ఆరోగ్య గ్రామాలుగా తీర్చిదిద్దండి

## మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోల్ నీయోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 22(ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**నూతన సర్పంచులు, వార్డు సభ్యులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ, శు భాకాంక్షలు రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఎన్నికై, నేడు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీలే అత్యంత కీలకమైనవని, మహాత్మా గాంధీ కలలు కన్న cగ్రామ స్వరాజ్యంc సాకారం కావడంలో స్థానిక ప్రజాప్రతినిధుల,పాత్ర ఎంతో అమూల్యమని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు,ఆరోగ్య గ్రామాలుగా తీర్చిదిద్దండి గ్రామాల్లో ప్రజారోగ్య పరిరక్షణ బాధ్యత స్థానికపాలకవర్గాలదేనని మంత్రి గుర్తుచేశారు, మీపదవీ కాలంలో గ్రామాల రోడ్లు, పరిశుభ్రత, పారిశుధ్యం, శానిటేషన్, స్వచ్ఛమైన తాగునీటి, సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, తద్వారా సీజనల్ వ్యాధులను అరికట్టి, ॥ఆరోగ్య తెలంగాణ ॥ సాధనలో మీ వంతు సహకారం అందించాలి॥ అని మంత్రి కోరారు,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా, ఆరోగ్య గ్రామాలుగా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.......


# సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకార మ త్సవం

## ప్రమాణ స్వీకారం చేయించిన గ్రామ పంచాయతీ సెక్రటరీ అరవింద్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 22 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గంలోని అన్ని మండలల గ్రామాలలో నూతనంగా ఎన్నికైనటువంటి, గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు, ఇందులో భాగంగానే, పుల్కల్, మండలం ఎస్, ఇటిక్యాల, గ్రామపంచాయతీ కార్యాలయంలో, గ్రామపంచాయతీ కార్యదర్శి అరవింద్, గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి, సర్పంచ్,ఉప సర్పంచ్, మరియు వార్డు మెంబర్లతో , ప్రమాణ స్వీకారం చేయించారు, అనంతరం వారికి, శాలువా పూలమాలలతో సన్మానించారు, ఈ సందర్భంగా సర్పంచ్,స్వప్న సురేందర్ గౌడ్, మాట్లాడుతూ, గ్రామంలో ఐదుసార్లు సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయిన నన్ను, మీ ఆదర అభిమానులతో,





ప్రేమానురాగాలతో, ఐదవ సారి నన్ను ఆదరించి,ఆశీర్వదించి, గ్రామ సర్పంచ్ గా గెలిపించినందుకు, ముందుగా మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ, గ్రామ అభివృద్ధికి, గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు , పరిష్కరించడానికి, ఇలాగే ఇకముందు కూడా మీ ఆదర అభిమానాలు మీ అండదండలు ఉండాలని, ఇప్పటికే గ్రామంలో మన ముందు ఎన్నో సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, స్కూలు ప్రహరీ గోడ, లైటింగ్స్, ఇలా మన గ్రామంలోని, ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఈసమస్యలను పరిష్కరించడానికి, ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, సహకారంతో, మన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ఈ సందర్భంగా ఎస్,ఇటిక్యాల, గ్రామ పరిధిలోని, రైస్ మిల్ ఓనర్, రామ్ చందర్, తన కుమారుడితో కలిసి వచ్చి, గ్రామ సర్పంచి వార్డ్ మెంబర్లకు, పూలమాల శాలువాలతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, మహిళలు, యువజన సంఘాల నాయకులు, యూత్ కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని, ముందుగా సర్పంచ్ వార్డ్ మెంబర్లకు అభినందనలు తెలియజేసి, తమ సంతోషం వ్యక్తం చేస్తూ, ఒకరికి నొకరు, స్వీట్లు మిఠాయిలు తినిపించుకున్నారు.......

# గ్రామ అభివృద్ధే నా లక్ష్యం...

## ఇష్రతాబాద్ సర్పంచ్ బలరాం అనిత శ్రీనివాస్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సదాశివపేట మండలం ఇష్రతాబాద్ గ్రామ నూతన సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన బలరాం అనిత శ్రీనివాస్, పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పైన 154 ఓట్ల తేడాతో విజయ కేతనం ఎగరేసి గ్రామస్థుల మన్ననలు పొందారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు సోమవారం నాడు సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టారు,అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే నా మొదటి లక్ష్యం అని గ్రామంలోని ప్రతి వార్డు సమస్యలను తీర్చి గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం అని అలాగే గ్రామంలో ప్రతి వార్డు సభ్యులు వారి వార్డు సభ్యులను పంచాయతీ దృష్టికి తేవాలని అన్నారు,తన పై నమ్మకంతో సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కే శ్రీనివాస్,వార్డు సభ్యులు షాహిన్ బేగం,అనసూజ,ఇర్ఫాన్, అబ్దుల్ రషీద్, నాగమణి, బలరాం రాములు,రాహూఫ్,మాజీ సర్పంచ్ కోడూరు రాములు,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ మోసిన్,హాజీ,సయ్యద్ రసూల్,డప్పు రేణుక, బలరాం శ్రీనివాస్,గరకుర్తి రాములు, కే నవీన్ కుమార్, డప్పు నర్సింలు,కోడూరు క్రిష్ణ,సునీల్, డప్పు వెంకటేష్,రాకేష్,సంపత్,రమేష్, బలరాం పాండు,గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రమాణ స్వీకారం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 : మంచిర్యాల జిల్లాలోని,స్థానిక గ్రామ పంచాయతీ ఇన్చార్జిలు గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక అధికారులు నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్,ప్రమాణ స్వీకారం చెయించారు. సోమవారం.దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో వ్యవసాయ అధికారి రంజిత్ కుమార్,ఈ ఓ లు సర్పంచ్ సరళ సోనియా-కిరణ్,ఉప సర్పంచ్ కారుకురి తిరుపతి,వార్డ్ మెంబర్,స్థానిక నాయకులు,ముద్దసాని వేణు,మౌళి సార్, కారుకురి బాలయ్య,సురేందర్, సత్యయ్య,మోటపలుకుల గట్టయ్య,సత్యయ్య,కమలాకర్,ముత్తె వెంకటేష్, కన్నెపల్లి గ్రామంలో సర్పంచ్ చుంచు నగేష్,ఉప సర్పంచ్ ముత్తె శంకరయ్య,స్థానిక నాయకులు ముత్తె నారాయణ,ముత్తె బీమేష్, గ్రామ నాయకులు కార్యకర్తలు చింతపల్లి గ్రామంలో అక్కల సత్యనారాయణ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ స్థానిక నాయకులు కార్యకర్తలు.లక్షెట్టిపేట మండలంలోని గ్రామాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు.సర్పంచ్ నలిమేల రాజు,ఉప సర్పంచ్, వార్డు మెంబర్ మీస శ్రీనివాస్ స్థానిక నాయకులు అంకతి శ్రీనివాస్,నలిమేల సత్యయ్య,స్థానిక నాయకులుఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు మెంబర్,స్థానిక అధికారులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు ప్రజలు యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..లక్షెట్టిపేట మండలంలోని గ్రామాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు.సర్పంచ్ నలిమేల రాజు,ఉప సర్పంచ్, వార్డు మెంబర్ మీస శ్రీనివాస్ స్థానిక నాయకులు అంకతి శ్రీనివాస్,నలిమేల సత్యయ్య,స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు మెంబర్,స్థానిక అధికారులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు ప్రజలు యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..





# రాజన్న దర్శనానికి వచ్చి తప్పిపోయిన మహిళ.



వేములవాడ టౌన్, (ప్రజాబలం), దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన ఒక కుటుంబంలోని మహిళ తప్పిపోయిన సంఘటన సోమవారం రోజు జరిగింది. కుటుంబ సభ్యులు, వేములవాడ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చీకట్ల సమ్మక్క భర్త రాజయ్య, (60) కులం గౌడ, ములుగు పల్లి గ్రామం, మహా ముత్తారం మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన చీకట్ల సమ్మక్క తమ కుటుంబ సభ్యులతో రాజన్న దర్శనానికి రావడం జరిగింది. సోమవారం రోజున బద్ది పోచమ్మ దేవస్థానంలో అమ్మవారి దర్శనం కోసం వచ్చి కుటుంబ సభ్యులతో దర్శనానంతరం మధ్యాహ్నం మూడు గంటలకు కుటుంబ సభ్యులకు తెలియకుండా బద్దిపోచమ్మ దేవస్థానం నుండి చీకట్ల సమ్మక్క తప్పిపోయినది. చీకట్ల సమ్మక్క కుటుంబ సభ్యులు ఆ మహిళ కోసం వెతకగా ఎక్కడ దొరకకపోవడంతో వేములవాడ పట్టణ పోలీసులను ఆశ్రయించినారు. పై ఫోటోలో ఉన్న మహిళ ఆచూకీ తెలిస్తే, 8106479146, లేదా వేములవాడ పట్టణ పోలీసుల సెల్ నెంబర్ 8331940691 తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సేవకే ఈ సర్పంచ్ పదవి...

## కంకోల్ సర్పంచ్ అబెంద మమత నాగేష్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**మునిపల్లి మండలం కంకోల్ గ్రామ నూతన సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన అబెంద మమత నాగేష్,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్టి అభ్యర్థి పైన 108 ఓట్ల తేడాతో విజయ కేతనం ఎగరేసి గ్రామస్థుల మన్ననలు పొందారు,రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు సోమవారం నాడు సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టారు,అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో అనేక వసతులు ఉన్నప్పటికీ గత పాలకులు గ్రామాన్ని అభివృధి చేయకుండా గాలికి వదిలేసారు, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో గ్రామంలోని ప్రతి సమస్యను తీర్చి గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలతో మమేకమై మండలంలో కంకోల్ గ్రామాన్ని ముందు వరుసలో ఉంచుతాం అని అలాగే గ్రామంలో ప్రతి వార్డు సభ్యులు వారి వార్డు సమస్యలను గ్రామ పంచాయతీ దృష్టికి తేవాలని అన్నారు,తన పై నమ్మకంతో సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి సంతోష,ఉప సర్పంచ్ ఏండి అప్సర్,వార్డు సభ్యులు,బి సువర్ణ, పెదగొల్ల రాజు,బేమిడిగ వీరేశం,నడిమిదొడ్డి నవీన్,బర్తప్పలి శ్రీకాంత్,దూదేకుల ఫాతిమా బేగం, ఎండీ జమీర్, ఓర్సు ఎల్లమ్మ,జె జ్యోతి,గ్రామపెద్దలు,మహిళలు యువకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజు జరిగిన వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ మండల పరిధిలోని వట్టెంల, చీర్లవంచ, అనుపురం, మారుపాక, లింగంపల్లి గ్రామాలలో నూతనంగా కొలువుతీరిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నూతన పాలకవర్గానికి తమ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు కృషి చేయాలని అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# చంద్రగిరి గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన బీసీ నేత, మాజీ సర్పంచ్ పొలాస నరేందర్.

### గ్రామాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించుటకు సమిష్టిగా కృషి చేయాలి. గ్రామ ప్రజల భాగస్వామ్యం ఉండాలి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన ముత్త సంజన-మహేష్, ఉప సర్పంచ్ ఈర్నాల రాజులతోపాటు పలురు వార్డు సభ్యులను చంద్రగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వేములవాడ మాజీ సర్పంచ్, బీసీ నేత, పొలాస నరేందర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పొలాస నరేందర్ మాట్లాడుతూ నూతన పాలకవర్గం ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి శక్తివంచన లేకుంటే కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇట్టి సన్మాన కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఏడెల్లి మరియా, వెంకట్ గౌడ్, ఎడెల్లి మల్లయ్య, దమ్మ భాస్కర్, న్యాత నరసయ్య, పల్కం లక్ష్మీరాజం, ముత్త ఎల్లయ్య, ముత్తమోహన్, బూర రాములు, చర్ల శ్రీనివాస్, హనుమంతు, నరేష్, సంజీవ్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఏ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రుత్విక్ సాయి.




వేములవాడ టౌన్, (ప్రజాబలం), సోమవారం రోజున వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయి పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకేను

# మేడారం జాతర నేపథ్యంలో భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** 2026 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజస్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయాలైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం మరియు శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారి ఆలయాలలో ఆదివారం రోజున భక్తుల రద్దీ భారీగా పెరిగింది. ఆదివారం రోజున పాఠశాలలకు, కళాశాలలకు మరియు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజు కావడంతో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. భక్తుల సౌకర్యార్థం ఈ రెండు ఆలయాలలో



24 గంటల పాటు భక్తులకు దర్శన సౌకర్యం కల్పిస్తూ ఆలయాలను రాత్రిపూట తెరిచి ఉంచారు. మేడారం జాతర సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుండి కాకుండా వివిధ రా(ష్ట్రాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లను, స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయినాయి. ఈ సందర్భంగా రాజన్న ఆలయ ఈవో రమాదేవి ఆలయ ఉద్యోగులకు ప్రత్యేక డ్యూటీలు కేటాయించి, భక్తులకు ఎలాంటి ఆసకార్యాలకు కలువకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని ఉద్యోగులకు సూచించారు. దర్శనం, క్యూలైన్, శాంతిభద్రతలు, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈవో ఉద్యోగులకు సూచించారు. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు 56,691 మంది భక్తులు భీమేశ్వరాలయంలో దర్శనాలు చేసుకున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

# నూతన పెరుక సంఘం ఏకగ్రీవంగా ఎన్నికలు జిల్లా అధ్యక్షుడు గా బోడ్డు శంకర్ ప్రధాన కార్యదర్శి గా చుంచు రాజు కిరణ్

## గౌరవ అధ్యక్షులు గా పెట్టెం లక్ష్మెన్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22** : మంచిర్యాల జిల్లాలోని నూతన పెరుక సంఘం లక్షెట్టిపేట ఎస్ ఆర్ ఆర్ గార్డెన్ లో రాష్ట్ర పెరుక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ మరియు,రాష్ట్ర కమిటీ,పెరిక కులస్తుల మరియు పెరుక నాయకుల సమక్షంలో మంచిర్యాల జిల్లా నూతన పెరుక సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ...రాబోయే కాలంలో మంచిర్యాల జిల్లా పెరుక సంఘం కృషి చేసే విధంగా అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికైన వారు జిల్లా అధ్యక్షుడు గా బోడ్డు శంకర్,ప్రధాన కార్యదర్శి గా చుంచు రాజు కిరణ్,గౌరవ అధ్యక్షులు గా పెట్టెం లక్ష్మెన్ వేయడం జరిగిందని తెలుపారు. మిగతా జిల్లా పెరుక కమిటీ,మండల కమిటీ,గ్రామ కమిటీ, సమావేశాలు,నిర్వహించే నూతన కమిటీలు వేయాలని సూచించారు. ఈ కమిటీ పార్టీలకు అతీతంగా పెరిక సంఘం కోసం పోరాడుతు, సంఘం కోసం కృషి చేసే విధంగా అందరి అందుబాటులో ఉండి మా పెరుక అభివృద్ధి కృషి చేసే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం గౌరవ అధ్యక్షులు మద్ద లింగయ్య,విద్యార్థి వసతి గృహ అధ్యక్షుడు గంగాధరి వెంకటేశ్వర్లు,రాష్ట్ర నాయకులు సుందరి ఆనంద్, చుంచు ఉషన్న,జిల్లా నాయకులు తిప్పని లింగయ్య,సందేల వెంకటేష్,గడ్డం శ్రీనివాస్,ఆకుల రాజేందర్,బొప్పు సతీష్,జిల్లా పెరుక యూత్ అధ్యక్షుడు అంకతి శ్రీనివాస్, లక్షెట్టిపేట అధ్యక్షుడు చిన్న రమేష్,యూత్ నాయకులు అంకతి తిరుపతి ఎంబడి తిరుపతి,అశోక్ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22** : రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు,ఈ.ఆర్.ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ...ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని,మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని,ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి 13, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, బి.ఎల్.ఓ. ల వారీగా సమీక్ష నిర్వహించి పురోగతి లేని బి.ఎల్.ఓ. లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రావులపల్లి అమ్మ ఆశీర్వాదం, ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 22 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం రావులపల్లి గ్రామంలో కన్నతల్లి ఆశీర్వ దముతో రావులపల్లి సర్పంచ్ ప్రమాణస్వీకారం ,చేసిన శ్రీకాంత్ రెడ్డి పెద్దలకు అన్నలకు అక్కలకు చెల్లెళ్లకు తమ్ముళ్ళకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ గ్రామ బాధ్యత నాకు ఇచ్చినందుకు అన్ని రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సర్పంచ్,ప్రమాణస్వీకారంలో శ్రీకాంత్ రెడ్డి తెలిపారు మా గ్రామ ప్రజలకు మీవోడు నావోడు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ప్రేమించి ప్రతి ఒక్కరి కష్టాల్లో భాగస్వామిని ఈ గ్రామానికి నా వంతు సహాయ సహకారాలు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు ప్రియతమ నాయకులు మా అన్న డాక్టర్ మెతుకు ఆనందన్న మళ్లీ భారీ మెజార్టీతో వికారాబాద్ గడ్డమీద గులాబీ జెండా పక్క మా గ్రామానికి ఒకే ఒకసారి కేటీఆర్ రావాలి మా గ్రామ ప్రజల కష్టసుఖాల్ని తెలుసుకొని మా ప్రజలకు మంచి గిఫ్ట్ గా 200 ఇండ్లు మంజూరు ఇవ్వాలని ఇది నా కోరిక గ్రామంలో సిసి రోడ్లు గాని అండర్ డ్రైనేజీ గాని వీధి దీపాలు గాని ప్రతి విషయములో వికారాబాద్ డివిజన్లోనే కాదు స్టేట్లో ఆదర్శ గ్రామంగా చేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఎవ్వరికీ కూడా నా నీ అని తేడా లేకుండా ప్రతి ఒక్కరికి నాలో ఉన్న ప్రేమ సంపూర్ణంగా అందిస్తానని ప్రతి ఒక్కరి కష్టాల్లో భాగస్వామి అవుతానని అందరికీ మేలు చేసే దిశగా గ్రామాన్ని తీర్చిదిద్దుతానని ఈ సభ ముందు ప్రజల ముందు మా అమ్మగారి చల్లని దీవెనలతో ఈ గ్రామాన్ని మంచి ఆదర్శ గ్రామంగా చేస్తానని సర్పంచ్ నాదిరిగా శ్రీకాంత్ రెడ్డి తెలిపారు

# మేనేపల్లి కలాన్,రెండవసారి వార్డు మెంబర్ ప్రమాణస్వీకారం చేస్తున్న పట్నం విజయ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి( ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: నవపేట్ మండలం మేనేపల్లి కలాన్ లో యువకుడు మంచి విద్యావంతుడు సర్పంచ్ ప్రమాణస్వీకారం చేసిన తలారి వెంకటమ్మ కుమారుడు రమేష్ గ్రామ ప్రజలు అందరూ కలిసి గ్రామ బాధ్యత నాకు ఇచ్చినందుకు అక్కలకు అన్నలకి అమలకు తమ్ములకి అందరికీ పేరుపేరునా శిరసు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నాను మన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని శుభముఖంగా తెలియపరుస్తా ఉన్నాను అదేవిధంగా 2019లో పట్నం విజయ్ వార్డు మెంబర్ గా మంచి ఘన విజయం సాధించారు మరి 20 25 లో కూడా వార్డ్ మెంబర్ గా విజయం సాధించి రెండుసార్లు వార్డు మెంబర్గా ప్రజలకు సేవ చేసి అదృష్టం వచ్చినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియపరుస్తూ గ్రామానికి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నా వంతు సహాయ సహకారాలు కృషి చేస్తానని పట్నం విజయ్ తెలిపారు

# గుండ్ల మర్పల్లి ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్, కావలి సౌందర్య,





**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 22(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మరిపల్లి మండలం గుండ్లమర్ పల్లి గ్రామంలో ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్ కావలి సౌందర్య ఉప సర్పంచ్,వార్డు వార్డు మెంబర్లు ప్రమాణస్వీకారం చేయడం జరిగిందని తెలిపారు ప్రమాణస్వీకారం చేసిన గుండ్ల మర్పల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు అందరికీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ప్రియతమ నాయకులు వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీర్వాదంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా కృషి చేస్తామని ఈశ్వర్,తెలిపారుగుండ్ల మర్పల్లి కాంగ్రెస్ పార్టీ తరపున పెద్దలకు అన్నలకు అక్కలకు తమ్ములకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచిఅందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని విద్యార్థి సంఘం నాయకుడు ఈశ్వర్ తెలిపారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com